
# మిసిమి

మాస పత్రిక

సెప్టెంబరు
1991
వెల రూ. 3





నెహ్రూ - ఎడ్వినా
లండన్ గ్లోబ్ థియేటర్‌లో

# మిసిమి

***"All that we are is the product of what we have thought," is "We are what we think."*** **– Dammapada.**

సంపుటి 2 సెప్టెంబరు 1991 సంచిక 26

## విషయసూచిక


విశ్వనాథవారితో
మధురవాణి – పురాణం సుబ్రమణ్య శర్మ

మతం శాస్త్రము సత్యశోధన – జస్టిస్ పి.ఎ. చౌదరి

ప్రధాని నెహ్రూ ప్రేమలేఖలు – జానెట్ మార్గన్

అవయవాల మార్పిడులు
వింత పోకడలు – డా॥ యం. సౌభాగ్యవల్లి

ఎర్నెస్ట్ హెమింగ్వే – అన్నపురెడ్డి వెంకటేశ్వర రెడ్డి

అమెరికాలో రావలసిన పెరిస్ట్రోయికా – సి. ధర్మారావు


ముఖచిత్రం

సృష్టికర్త నీవునీ సృష్టిలోని
మానవుండనే నిద్దతి మధ్య మనకు
ముసుగులో గ్రుద్దులాటలు పొసగవింక
హక్కు గలదయ్య! ప్రశ్నమేయంగ నిన్ను

మహాకవి జాషువా

వార్షిక చందా రూ.40/-

Printed, Published and Edited by Shri ALAPATI RAVINDRANATH for and at Kala Jyothi Process Pvt. Ltd., 1-1-60/5, Ifterkar Mansion Lane, R.T.C. X Roads, Musheerabad, Hyd-20. Ph. 64220, 64337

**Editorial NEST**

B-15, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 034. Ph. 247717

**Residence**- B-17, Journalist Colony, Jubilee Hills, Hyderabad-500 034

# Russia With Love

In building the new union, a new balance of political power this time around, Yeltsin not Gorbachev - is the senior partner. - Time.

★ ★ ★

The dramatic tale of how a handful of party hacks hijacked Soviet democracy - Until a popular revolt shattered their ill-hatched plants.

Drawin used to go into the Zoological Gardens in London, and standing by the glass case containing the cobra di capello, put his forehead against the glass while the cobra struck out at him. The glass was between them; Drawin's mind was perfectly convinced as to the inability of the snake to harm him: yet he would always dodge. Time after time he tried it, his will and reason keeping him there, his instinct making him dodge. The instinct was stronger than both will and reason.

The Russians are no longer to be governed like Dostoyevsky characters - Time.

★ ★ ★

*Gone With The Wind* was no longer a symbol of American capitalism. Over porcelain bowls of tea (vodka had become rare under the anti-alcohol drive), young Russian directors stressed that they felt liberated. Hard-hitting literature, too, was no longer taboo. Vladimir Nabokov and Boris Pasternak were heroes.

# విశ్వనాథ వారితో మధురవాణి

(వ్యూహజనితం)

పురాణం సుబ్రమణ్యశర్మ

విశ్వనాథ సత్యనారాయణ మధురవాణి పేకాడుతూ వుంటారు. సత్యనారాయణ గారు వక్కపొడి నముల్తూ 'థూ థూ' అని తూస్కారాలు చేస్తూ మెడరిక్కించి యిటు అటూ చూస్తూ 'సెట్' చేయడంలో నిమగ్నమై వుంటారు. సత్యనారాయణ గారు ముక్క వేస్తారు. మధురవాణి ముక్క తీసి–

మధురవాణి : షో

విశ్వనాథ : కొంప ముంచావే – నాలుగు సెట్లు అయాయి. ఈ వెధవ ఆసు చూడు, రామ్ రామ్.

మధురవాణి : యీ పేకాటకీ రామాయణానికీ ఎలా కుదురుతుంది?

విశ్వనాథ : మరల నిదేల రామాయణం బన్నచో–

మధురవాణి : తెలుసులెండి 'తినుచున్న యన్నమ్ తినుచున్నదిన్నాళ్ళు' అంటారు. అన్నం తినడం రామాయణం రాయడం ఒకటేనా?

విశ్వనాథ : ఎవడిష్టం వాడిది థూ.....

మధురవాణి : నేనన్నదదికాదు. వాల్మీకి రామాయణం అర్థంగాకపోతే తప్పు వాల్మీకిది కాదు.

విశ్వనాథ : కాదు

మధురవాణి : మరి రామాయణ కల్పవృక్షం అర్థం గాకపోతే తప్పంతా సత్యనారాయణ గారి దైనట్లు మాట్లాడుతారే?

విశ్వనాథ : అల్లా గడ్డి పెట్టు అడిగే వాళ్ళకి. ఈ జన సమూహమున యందు నే శరీర మాత్రముగ బోవు చుంటి నా మానసంబు సమిత తృష్ణాలసంబంత కంత భూమి మీదనుండి స్వర్గానికి మెట్లు కట్టు.

మధురవాణి : పేకాడుతూన్నప్పుడు కూడనా–

విశ్వనాథ : నా (పాడు) మనసుకి విశ్రాంతి యేది? కాసేపు ఆ మనసును పట్టించు కోకుండా వుందామని చీట్లపేక ఆడుతూ కూర్చుంటా. అప్పుడూ ఆగదు యీ మనస్సు.

మధురవాణి : ఏం చేస్తుంది?

విశ్వనాథ : మనకు తిథులున్నాయి కదా! ప్రతి తిథిలోనూ చంద్రుడెప్పుడు ఉదయిస్తాడు? ఎప్పుడస్తమిస్తాడు! ఏ దిశనుండి వెన్నెలలు ఎలా పడతాయి? చీకట్లు ఎలా కమ్ముతాయి? యిలా నేను ఎన్ని రాత్రులు నిద్ర లేకుండా ఆకాశం వైపు చూస్తూ గడిపానో...

మధురవాణి : మిమ్మల్ని విమర్శించే వాళ్ళు మిమ్మల్ని చదవకుండా విమర్శిస్తున్నారను కుంటా–

విశ్వనాథ : వాడికి మనస్సనేదే వుంటే, చదవటమనేది తెలిస్తే నారామాయ్మాయణం చదివిన వాడు లోకాన్ని నేను ఎంత నిశితంగా అనుశీలించానో తెలుసుకుం టాడు. కాలంలోని ప్రతి లిప్త నేను చూచాను. దేశంలోని ప్రత్యంగుళం నేను కొలిచాను.

మధురవాణి : అన్నట్లు అడవిలో సీతారాములు గడిపిన మొదటి రాత్రి గురించి రాశారు. మీరెప్పుడైనా అడవుల్లో వున్నారా?

విశ్వనాథ : వ్రాయాలంటే అడవిలో కాపురం. వుండనక్కర్లేదు. భావించగల మనస్సుం డాలి. అది నిత్య జాగ్రదవస్థలో వుంటుంది.

మధురవాణి : అంటే రైలులో వెళ్ళినా కారులో వస్తున్నానా?

విశ్వనాథ : అవ్వో! దీనికి తోడు అడవిలో తిరగా. వేటను గురించి జిమ్‌కార్బెట్, హెండర్ సన్, సింగ్ వీళ్ళందరివీ చదివా–

మధురవాణి : జిమ్ కార్బెట్ చదివి సీతారాములు అడివిలో గడిపిన మొదటి రాత్రి వ్రాశానంటారా? (నవ్వు)

విశ్వనాథ : ఇవన్నీ నాకేమి ఒరిగించాయి. వాటిలోని విషయాలు నా మనసులో పడిన తరువాత వాటికి కలిగే సంస్కారం వేరు. అవి నా అనుభవ విషయాలవుతాయి.

మధురవాణి : చిత్రంగా వుందే–

విశ్వనాథ : ఏనాడో ఎక్కడో నేను అలా అడవిలో రాత్రిళ్ళు గడపివున్నాననే అనిపిస్తుంది.

మధురవాణి : ఏది మీ చెయ్యి యిలాగివ్వండి. చూస్తా–

విశ్వనాథ : సరే నా చెయిస్తే నాకేమిస్తావ్?

మధురవాణి : ఓ ముద్దు సరేనా–

విశ్వనాథ : నాకు భారత ప్రభుత్వం వారిచ్చిన పద్మభూషణ కంటె ఎక్కువే. ఇదిగో చూడు.

మధురవాణి : రేఖలు ఎర్రగా వుండి మృదువుగా వుంది మీ హస్తం. (ముద్దు పెట్టుకుంటుంది)

విశ్వనాథ : చేతినా

మధురవాణి : శిరోరేఖ అరచేతి మధ్యలో వాలి, చంద్రస్థానానికి చేరి, రెండుగా చీలితే–

విశ్వనాథ: చీలితే

మధురవాణి : అసాధారణమైన యోచనా, సృజనాత్మక శక్తి కలిగి వుండటాన్ని సూచిస్తుంది. చిటికిన వ్రేలు పొడుగ్గా వుంటే సాహిత్యంలో ప్రతిభను చాటుతుంది.

విశ్వనాథ : యింకా

మధురవాణి : బొటనవ్రేలు స్ట్రెయిట్ రెండవ కణువు స్టిఫ్‌గా వుండి గోళ్ళు ఎరుపుగా, పొడవుగా, వెడల్పుగా వుండి, ప్రతి గోరు చంద్రవంకలు కల్గివుంది.

విశ్వనాథ : యింతకీ ఏమంటావు?

మధురవాణి : సాహిత్య రంగంలో తగిన మీ మానసశక్తిని శిరోరేఖ చూపిస్తోంది. దీక్ష, కృషి చేయడానికి కావలసిన శక్తి, ఓపిక మీ హృదయ శిరోరేఖల మధ్య దీర్ఘ చతురస్రాకారంగా ఏర్పడిన ఆకారం యిందుకు కారణం.

విశ్వనాథ : నువ్వు చెప్పింది నేనెట్లా నమ్మేది?

మధురవాణి : జార్జిబెర్నార్డ్‌షా, అల్బర్ట్ ఐన్‌స్టీన్, మార్క్ ట్వైన్ గారి జాతకాల్లాగ మీ జాతకం వుండబట్టే నేను చెప్పగలిగా.

విశ్వనాథ : అబ్బో చాలా ఘటికురాలివే. చెప్పు–

మధురవాణి : మీ చేతి వేళ్ళు కణుపులుగా వుండటం (నాట్ జయింట్స్) మంచి విమర్శనాశక్తికి నిదర్శనం. వేళ్ళు పొడవుగా విడి విడిగా వుంటే స్వాతంత్ర్య భావము, ఆత్మ విశ్వాసం ఎక్కువగా వుంటాయి.

విశ్వనాథ : వున్నదే అది. నువ్వు నాకు జోస్యం చెప్పినందుకు నీకు నేనో రహస్యం చెబుతాగా విను. మనకు తెలిసిన మాటలనే, మనం పలికే పదాలనే వుపయోగించి ఒకానొక విన్యాస విశేషం చేత కవి జగాలనే సమ్మోహింప జేస్తాడు.

మధురవాణి : అయితే వున్నదంతా కవి విన్యాస మహిమలో వుందంటారు?

విశ్వనాథ : నన్నయ్యయు దిక్కన్నయు నన్నావేశించిరి, పరిణాహమనస్సం చన్నత వారలు పోయిన తెన్నున మెఱుగులను తీర్చి దిద్దుచు బోదున్

మధురవాణి : మీ ఫేట్ లైన్ చంద్రస్థానం నుండి బయల్దేరి సూర్య స్థానానికి చేరిందంటే అర్థం మీకు జ్ఞానపీఠం బహుమతి వచ్చి వుంటుంది. అవునా?

విశ్వనాథ : నీవు పేపర్లో చదివి చెబుతున్నావు; లేదనేందుకునేనెవణ్ని?

మధురవాణి : ఏదైతే నేమిటి? భూమి గుండ్రంగా వుండి తన చుట్టు తాను తిరుగుతోందని జాగ్రఫీ పుస్తకాల్లో స్పష్టంగా వుంటే, మీరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి వేయి పడగలున్నాయనీ ఆ పడగల మీద భూమిని మోస్తున్నాడని నమ్ముతున్నారేవిటి?

విశ్వనాథ : భూమిని సుబ్రహ్మణ్యేశ్వరుడు మోస్తున్నాడన్నది పౌరాణికమైన మాటకాని భూగోళ విషయం కాదు.

మధురవాణి : అంటే జాగ్రఫీ వేరు పురాణాలు వేరూనా?

విశ్వనాథ : అవును. అంటే సహస్ర ముఖంగా ధర్మం వుంటుంది. ధర్మం చేత భూమి పాలింపబడుతూ వుంటుందని అర్థం. అదే వేయి పడగలు.

మధురవాణి : మీ నవల్లో రామేశ్వరశాస్త్రి నాలుగు వివాహాలు చేసుకున్నాడు. బ్రాహ్మణులు అన్ని పెళ్ళిళ్ళు చేసుకోవచ్చని చెప్పడంలో మీ వుద్దేశం?

విశ్వనాథ : అది సాంకేతికమైన విషయం. యథార్థం కాదు.

మధురవాణి : సుబ్బన్నపేటలో పాములు ఎక్కువా?

విశ్వనాథ : సుబ్బన్నపేట సుబ్బన్నపేట కాదు. అది దేశానికంతా చిహ్నం. పాములంటావా అవి పాములు కావు. గ్రామాధికారి నాలుగు పడగల పామును చూస్తాడు. అది చాతుర్వర్ణ్య ధర్మం. అరుంధతికి రెండు పడగలు కనిపిస్తాయి, అది దాంపత్య ధర్మము. చివరికి ఒక పడగే కనిపిస్తుంది. అది అంతా కలిసి ఏక రూపమైన ధర్మము.

మధురవాణి : మీరు జమీందారీ విధానాన్ని సమర్థించారని అవునా?

విశ్వనాథ : ఇక్కడి జమీందారు రాజస్థానీయుడు. రాజనగా ఒకే వ్యక్తి రాజు కాదు. దేశాన్ని పాలించే వాళ్ళంతా కలిసి ఒక రాజు. ఇక్కడ జమీందారంటే పాలకవర్గం అని అర్థం.

మధురవాణి : మీరు రాసింది అడిగితే మీరే కాదంటున్నారు. మీతో ఎల్లావేగడం? మరి జమీందారు కొడుకు రంగారావు మాటేమిటి?

విశ్వనాథ : విజాతీయమైన భావానికి లొంగిపోయి సంప్రదాయము స్వజాతి లక్షణము మర్చిపోయిన వాడు రంగారావు.

మధురవాణి : మరి గుర్రప్పందాల గురించి వ్రాశారు.

విశ్వనాథ : గుర్రప్పందాలంటే గుర్రాలు, పందాలు కావు. విజాతీయ సంస్కృతి వ్యామోహానికిది చిహ్నం.

మధురవాణి : సుబ్బన్నపేటకి ఎలక్ట్రిసిటీ వస్తే విద్యుద్దీపాలని తిట్టారు మీరు?

విశ్వనాథ : దీపాలంటే విద్యుద్దీపాలని తిట్టాననా? అనాది నుంచీ యీ దేశం గ్రామ నాగరికత కలది. లక్షలాది పల్లెటూళ్ళు – ప్రధాన వృత్తి వ్యవసాయము కల యీ దేశం పరిశ్రమలు కల దేశాల నాగరికత నవలంబించి చెడిపోతున్నదని తాత్పర్యం.

మధురవాణి : పంపులు వస్తే వీథుల్లో పంపుల్ని తిట్టారు. మీరు మీ యింట్లో విద్యుద్దీపాలు వాడటం లేదా? పంపుల్లోంచి నీళ్ళు వస్తే తాగటం లేదా?

విశ్వనాథ : నేను వేయిపడగలు రాసేనాటికి పట్టణ నాగరకత వచ్చి ఎల్లా గ్రామాలు పాడవుతున్నాయో చెప్పాను. పంపుల్నీ దీపాల్నీ తిట్టాననా? అవన్నీ సాంకేతికమైన విషయాలు.

మధురవాణి : మొత్తానికి మీరు మార్పులకి వ్యతిరేకి. మీదంతా వెనకచూపే కాని ముందుకు చూడలేరు.

విశ్వనాథ : పిచ్చి పిల్లా. నీకు విశ్వనాథ అర్థం కావాలంటే, వాని సనాతన ఉపదేశాలని కొట్టి పారెయ్యకుండా వుండాలంటే సాహిత్యం సంస్కృతి అవిభాజ్యం, వాటి ఉద్ధరణ కూడా అవసరం అని గ్రహించాలి.

మధురవాణి : మీకసి అంతా ఎవరి మీద?

విశ్వనాథ : అంటే పాలకవర్గం, ధనికులు సంప్రదాయాన్ని, దేశీయ పాండిత్యాన్ని, దేశీయ సంస్కారాన్ని నిరాదరిస్తున్నారని నా తాత్పర్యం.

మధురవాణి : సుబ్బన్నపేట గురించి చెప్పడానికి ముందు ఒక ఆవూ–పాము, ఆ పాము ఆవుపాలు తాగుతూ వుండటం చెప్పారు. ఆ కథ ఎందుకు?

విశ్వనాథ : అది యీ దేశం యొక్క స్వరూపం చెప్పటానికి అలా వ్రాశాను. ఏమిటయ్యా యీ దేశం యొక్క స్వరూపం అంటే యీ దేశం యొక్క సంస్కారం యొక్క పునాది అది. ఆధిదైవికము అన్న విషయం. అంతే గాని, యిది నిజంగా పామూ కాదు, పాము పడగలూ కాదు.

మధురవాణి : అయితే వేయి పడగల్లో నిజానికి పడగలూ లేవు, పామూ లేదు. బలే చమత్కారంగా వుందే.

విశ్వనాథ : నిజమే. ఉన్నది ధర్మము, సంప్రదాయము, భారతజాతి యొక్క సంస్కారము. ఈ గ్రంథంలో ప్రధానంగా సహస్ర ముఖమైన వేద ధర్మం ప్రతిపాదింపబడింది. ఇది తెలుసుకుంటే సరి అంతాఅర్థం అవుతుంది నీకు.

మధురవాణి : మరి మీ నవలలో పసిరిక అనే పాత్రను ఎలా సృష్టించారు? అలాంటి పాత్ర వుంటుందా?

విశ్వనాథ : పసిరిక మంగమ్మ బిడ్డ, చూస్తే పాములే వుంటాడు. ఈలలు వేస్తాడు. గాలిలో తేలి పోతాడు. రామేశ్వరశాస్త్రి చాతుర్వర్ణ్యానికి చిహ్నం. అయితే పసిరిక వ్యవసాయానికి చిహ్నం కదా! అలాంటి వాడు వుండవచ్చు – వుంటే.

మధురవాణి : మీరు సృష్టించారన్న మాట.

విశ్వనాథ : ఆశ్చర్యం లేదు కాని, ప్రధానంగా పసిరిక కృషికి చిహ్నం. అది అచ్చమైన పంచభూతముల బహిఃప్రకృతి మీద ఆధారపడివుంది.

మధురవాణి : అంటే

విశ్వనాథ : వానకు నానాలి. గాలి వీచాలి. ఎండలు కాయాలి. పంటలు పండాలి. పాములూ, పిట్టలూ యథేచ్ఛగా సంచరించాలి. ఇది వ్యవసాయం యొక్క స్వరూపం. ఇదంతా ఒక మనుష్యుని ఆకారంగా చేసి వాణ్ని పసిరిక అన్నాం. ఇంతే భేదం.

మధురవాణి : మరి వాణ్ని పాములెందుకు కరిచాయి పాపం.

విశ్వనాథ : విను చెప్తా. వ్యవసాయం రెండు రకాలు. పొలం వాన ఆధారంతో పండితే దాన్ని దేవమాతృక అంటారు. ఆనకట్టలు కట్టి కాల్వలు తవ్వి పండిస్తే వాటిని అదేవమాతృకలంటారు. పల్లపుటూళ్ళ పంటల వాళ్ళు బోలెడంత విశ్రాంతి కల వాళ్ళు. తేలికగా పండుతూ వుంటే బోలెడంత విశ్రాంతి వుంటే ధర్మాన్ని వాళ్ళు పాడుచేస్తారు.

మధురవాణి : చిత్రం చిత్రం. మహాచిత్రంగా వున్నాయి మీ మాటలు.

విశ్వనాథ : మూడు వందల అరవై రోజులు పొలంలో పాటుపడవలసిన వారు రాజకీయ, మత, సాంఘికాభిప్రాయాల మీదకు దండెత్తేందుకు పాపం వారికి విశ్రాంతి యేది?

మధురవాణి : కష్టపడేవాణ్ని నిద్రలేపడం ప్రమాదం అంటారు.

విశ్వనాథ : అంతే. అటువంటప్పుడు ధర్మం అజ్ఞులచేత పాలింపబడవలసి వస్తుంది. అందుకనే పసిరిక గ్రామాధికారి చేతినున్న గడియారం, ఫౌంటెన్ పెన్, చొక్కా మొదలైనవి పెట్టుకొని వెళ్ళేసరికి పాములతణ్ణి కరచినవి.

మధురవాణి : పాపం

విశ్వనాథ : ఈ రెండు నాగరికతలు అంత భిన్నములు. రెండూ రెండుగా రక్షింపబడితేనే ధర్మం రక్షింపబడుతుంది.

మధురవాణి : నిజమే – మన మతం కూడా క్షీణదశకు రాలేదా?

విశ్వనాథ : అన్ని సిద్ధాంతాలు మొట్టమొదట మంచివే. మనుష్యుల కామక్రోధాదుల చేత కాలముమీద వాటి లక్షణాలు చెడతవి. ఎంత కొత్త సిద్ధాంతమైనా అంతే. ప్రజాస్వామికము మంచిదే. ఆచరణలో యెంత దోష భూయిష్టంగా వుంది? అట్లాగే హిందూ ధర్మమున్నూ.

మధురవాణి : దీనికంతా కారణం ఎవరు?

విశ్వనాథ : మనిషే. వాడికి అధికార వాంఛ. స్వార్థం పుట్టుకతో వున్నాయి. వాడు సర్వధర్మాన్నీ నాశనం చేస్తాడు.

మధురవాణి : తరువాత

విశ్వనాథ : స్వార్థపరుల చేత యీ రీతిగా నాశనం చేయబడ్డ ధర్మాన్ని మరికొందరు స్వార్థపరులు అసలాధర్మం యొక్క మూల స్వరూపమే చెడ్డది అని చెప్పి, తమ స్వార్థానికి ఉపయోగపడే అధర్మాన్ని ధర్మంగా ప్రతిష్ఠిస్తారు.

మధురవాణి : ఇదంతా కావాలనే చేస్తారంటారా?

విశ్వనాథ : నెహ్రూ గారి డెమాక్రసీ, సెక్యులరిజం, మైనారిటీకి మెజారిటీకి లేని హక్కులూ అట్లాటివే.

మధురవాణి : మీరెప్పుడూ ఇంగ్లీషు మందులు పుచ్చుకోలేదా?

విశ్వనాథ : ఎన్నో కష్టసమయాలను ఆపద్దశలను పోతన గారి భాగవతం లోని షష్ఠ స్కంధంలోని నారాయణ కవచం పారాయణతో పోగొట్టుకున్నాను.

మధురవాణి : ఏవన్నా ఎక్సర్‌సైజు చేసే వారా?

విశ్వనాథ : వ్యాయామం. యోగాభ్యాసం నిత్యం చేసే వాడ్ని. వ్యాయామం పెద్దయ్యాక మానేసినా, యోగాభ్యాసం తప్పనిసరిగా కొనసంటూ వుండేది.

మధురవాణి : కాఫీ పుచ్చుకుంటారా?

విశ్వనాథ : కొంచెం పంచదార ఎక్కువ వెయ్యి.

మధురవాణి : అన్నట్లు ముక్కామల నాగభూషణం గారు రష్యా వెళ్ళార్ట. అక్కడ మాస్కో లోని తెలుగు అకాడమి అధ్యక్షురాలు వేయి పడగలని మెచ్చుకోవడమే కాకుండా కిన్నెరసాని పాటల్ని పుత్తడి బొమ్మ పూర్ణమ్మతో పోల్చి మాట్లాడిం దట.

విశ్వనాథ : ఇంకేముంది? యితగాడికి మతిపోయి వుండాలి.

మధురవాణి : సాహిత్యేతరమైన ప్రిజుడిస్సులు యిలాగే వుంటాయి. స్టైల్లేనాకి అవేవీ వుండవు గదా! వేయి పడగలు ఫ్యూడల్ సిద్ధాంతాన్ని శ్లాఘించి ప్రగతిని నిరోధిస్తోందని ఆయన బాధవి వుంటుంది.

విశ్వనాథ : ప్రగతిని తిరోగతిని సారస్వతం సాధిస్తుందనుకోవడం సమంజసం కాదు.

మధురవాణి : మీకు సంగీతం వచ్చా?

విశ్వనాథ : నేను అన్ని రాగాలు పాడుతాను (నవ్వి) పేర్లు తెలియవు.

మధురవాణి : నవలలు మీరు వ్రాయరట గదా.

విశ్వనాథ : నేను చెబితే మా వెంకటేశ్వరులు వ్రాశాడు. వేయి పడగలు పూర్తిగా నెలరోజులు పట్టలా – వీరవల్లడు, జేబు దొంగలు, కడిమి చెట్టు, బద్దన్న సేనాని మా -ష్యుడు చతుర్వేదుల లక్ష్మీనరసింహం రాశాడు. ఇంకా ఎందరో రాశారు నా నవలలు.

మధురవాణి : ఇన్ని రాశారు కాని మీ జీవితచరిత్ర వ్రాయలేదేమి?

విశ్వనాథ : నా కవిత్వం అంతా నా జీవితంలోని అనుభవాల మయం. లోకవ్యక్తిని కావ్యవ్యక్తినయ్యాను. రామాయణంలో దశరథుణ్ని బంధుజ్యేష్ఠుడన్నాను. వేయి పడగలలో రామేశ్వరశాస్త్రి బంధుజ్యేష్ఠుడన్నాను. ఎవరి గురించి? మా నాయనగారు శోభనాద్రి గురించి. నీ చుట్టూ వున్న లోకంలో నీకు చెందని భాగం ఏం వుంటుంది?

మధురవాణి : ఇందులో వెదుక్కోవాలి. స్పష్టంగా రాయవచ్చు కదా.

విశ్వనాథ : భలే దానివే! నీక్కూడా యీ పిచ్చి పట్టిందా? నా గ్రంథాలన్నీ చదివిన వాడికి నా జీవితమంతా తెలుస్తుంది. ఇక నా పుట్టిన తేదీ, చచ్చిన తేదీ మధ్య తేదీలలో నేను బ్రతకలేక చచ్చినవీ, చావలేక బ్రతికినవీ అయిన ఘట్టాలే కదా చరిత్రగా వ్రాయాలంటే. అలాంటిది వ్రాయటమంటే నాకు తలకాయనొప్పి.

మధురవాణి : ఎంతో కొంత రాశారట గదా.

విశ్వనాథ : నేను అనే వాణ్ణి ఈ శరీరం కాదు గదా! ఆ నమ్మకం నాకు గట్టిగా వుంది. ఆ 'నేను' అనే వాణ్ణి నా పుస్తకాల నిండా నింపా. నా శరీరం తీసికెళ్ళి కృష్ణ ఒడ్డున తగలేస్తారు. నా పుస్తకాలను తగలేస్తే ఆ 'నేను' అనే వాణ్ని కూడా తగలేసినట్లవుతుంది. నేను తగలేస్తే తగల బడేవాణ్ణి కాను. పాతిపెట్టితే పాతి పెట్టబడే వాణ్ణి కాను.

మధురవాణి : అబ్బ! ఎంత మృదువుగా వుంది మీ ధోరణి–

విశ్వనాథ : అది అంతే. ఎవరైనా ప్రసాదంగా కొబ్బరి చిప్పపెడితే వెంటనే నోట్లో వేసుకునే వాడిని కాదు.

మధురవాణి : ఏం చేసే వారు?

విశ్వనాథ : ఏదో కొట్లో కాస్త ఉప్పుగల్లు తీసుకునే వాడ్ని. కూరల మార్కెట్టుకి పోయే దాకా ఆ ఉప్పుగల్లు కొబ్బరిముక్కా చేతిలో వుండేవి. పచ్చిమిరపకాయలు కనపడగానే యీ కొబ్బరి ముక్కకూ ఉప్పుగల్లుకీ రుచులు కల్పించే వాడిని నోట్లో.

మధురవాణి : బాగానే వుంది సరసం.

విశ్వనాథ : సరసం కాదు. అదే క్షణాలలో భగవద్విషయికమైన రామాయణ భావనతో ఒక యిరవై ముప్పై పద్యాలు మనసులో అల్లుకునే వాడ్ని

మధురవాణి : ఆశ్చర్యం! ఇరవై ముప్పై పద్యాలే–

విశ్వనాథ : ఇంటికి రాగానే వాటిని కాగితం మీద పెట్టే వాడ్ని

మధురవాణి : అందుకే మిమ్మల్ని తెలుగువాళ్ళ గోల్డు నిబ్బు, కొండవీటి పొగమబ్బు అని ఏవో అన్నాడు శ్రీశ్రీ.

విశ్వనాథ : నీకు వాడు ఫ్రండా?

మధురవాణి : మీలాగే

విశ్వనాథ : ఏవన్నా డింకా

మధురవాణి : 'నాకు కులం అనీ, మతం అనీ పట్టింపు లేవీ లేకపోయినా ఈనాడు మరో కవి కులగురువు మాయమయినాడని వాపోతున్నాను
మాటలాడే వెన్నెముక
పాటపాడే సుషుమ్న
నిన్నటి నన్నయభట్టు

ఈనాటి కవిసామ్రాట్టు
గోదావరి పలుకరింత
కృష్ణానది పులకరింత
కొండవీటి పొగమబ్బు! అన్నాడు శ్రీశ్రీ

విశ్వనాథ : నయం ఇంకా నేను వాడికంటె తర్వాత పోయుంటే చచ్చేవాడ్ని.

(ఇంకా వుంది)

# మతం: శాస్త్రం: సత్యశోధన

జస్టిస్ పి.ఎ. చౌదరి

మతం ఒక సత్యాన్ని ప్రకటించి ఆ విషయాన్ని పరిశోధించనీయదు. ఉదాహరణకు ఈ సృష్టిఅంతా భగవంతుడు వారం రోజుల్లో చేశాడని, అందులో మానవుడిని మహోన్నతునిగా సృష్టించాడని బైబిల్ చెబుతుంది. దీనిని కాదన్న వారిని మతం క్షమించదు. పైగా శిక్షిస్తుంది. ఇదీ సత్యం ఎడల మత దృక్పథం. సత్యం ఎడల శాస్త్రీయ దృక్పథం దీనికి పూర్తి విరుద్ధంగా ఉంటుంది. శాస్త్రం ఏ ప్రతిపాదన నయినా చర్చించక గాని, పరీక్షించక గాని అంగీకరించదు. అప్పటి వరకూ అవసరమయితే తీర్పును వాయిదా వేస్తుంది. సాక్ష్యాధారాలు లేకుండా, చెప్పదు. ప్రయోగం ద్వారా సత్యాన్ని నిరూపిస్తుందే గాని బల ప్రయోగం ద్వారా సత్యపరిశోధనను నిషేధించదు.

ఫిలాసఫీ (తత్వశాస్త్రం) మతానికి శాస్త్రానికీ మధ్య విహరిస్తూ నిత్యం ప్రశ్నలతో, చర్చలతో ఈ సృష్టిని గూర్చి, మానవుని గూర్చి శోధిస్తూ విజ్ఞానాన్ని పై పై మెట్టుకు మోసుకుపోతుంది.

శాస్త్రానికి, ఫిలాసఫీకి సత్యశోధన, శాస్త్రీయ పద్ధతి ప్రధానమైతే మతానికి అంధవిశ్వాసం ఆధారమౌతుంది. సత్యాన్ని కనుగొనడం కోసం శోధించే పరిశోధకుడు ఫలితాలను చూసి భీతి చెందదు. అది ఎంత చేదుసత్యమైనా సాక్ష్యాధారాలతో నిరూపణ చేసుకొని ప్రపంచానికి చాటి చెబుతాడు. మన పూర్వీకులకు విమానయానం తెలుసా? లేదా? మన పూర్వీకులు విద్యుచ్ఛక్తిని వినియోగించారా? లేదా? అనే విషయాలు దేశభక్తితోనో, పూర్వీకుల ఎడల గౌరవ భావంతోనో ఆలోచించవలసినవి కావు. పురాణాల్లో చెప్పిన విమానాలు ఏ ఇంజనీరింగు సూత్రాల ఆధారంగా నిర్మింపబడ్డాయి? పైలెట్‌లు ఉండే వారా? ఇంధనంగా దేనిని వాడే వారు? ఆ రోజుల్లో అటువంటి సామగ్రి దొరకడానికి ఆస్కారం ఉన్నదా? అనే సవాలక్ష ప్రశ్నలు తలఎత్తుతాయి.

''వేదాంతం గానీయండి. సాహిత్యం గానీయండి. గణితం గానీయండి. గానం గానీయండి, ఏదో ప్రశ్న పుదుతూనే ఉంటుంది. ఇతరులను కించపరుద్దామని కాదు. సత్యం తెలుసుకుందామని మాత్రమే. తెలుసుకొన్న సత్యాన్ని ప్రకాశింప జేద్దామని మాత్రమే'' అని తాపీ ధర్మారావుగారు చెప్పిన మాటల గుర్తించుకోదగినివి. కోర్టులో సాక్షి ప్రమాణం చేసినట్లుగానే పరిశోధకుడు సత్యం ఎదుట ప్రయాణం చేసి ''అంతా నిజమే చెబుతాను. అబద్ధం చెప్పను'' అని తన పరిశోధనను ప్రారంభించి తుది దాకా సాగిపోతాడు. ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త గెలీలియో 'భూమిచుట్టూ సూర్యుడు తిరగడం లేదు. భూమి సూర్యుని చుట్టూ తిరుగుతున్నది.' అన్న సత్యాన్ని కనుగొని ప్రకటించాడు. అది కాథలిక్కులకు ఆగ్రహం కలిగించింది. ఆయన్ను శిక్షించారు. అయినా ఆయన చూసిన సత్యాన్ని నమ్ముతూనే ఉన్నానన్నాడు.

జన్యుశాస్త్రంలో లైసెంకో ఓ కొత్త సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు: స్వతస్సిద్ధమైన గుణగణాల మాదిరిగానే అలవరచుకొన్న గుణగణాలు కూడా సంక్రమిస్తాయి

ట౯. దీనిని కాదన్న వేత్తలను ఉద్యోగం నుంచి ఊడబెరికాడు స్టాలిన్. దీనితో ప్రపంచ ప్రఖ్యాత జీవశాస్త్రవేత్త జె.బి.ఎస్. హాల్డెన్, కమ్యూనిస్టు పార్టీని వదిలేశాడు. పరిశోధనా ఫలితాలు ఎన్నికల్లో విజయావకాశాలు మెరుగుపరుస్తాయా? దెబ్బతీస్తాయా అని గాని పార్టీ సిద్ధాంతాలకు పొలిట్ బ్యూరో తీర్మానాలకు అనుకూలమా, ప్రతికూలమా అని గాని ప్రజల నమ్మకాలకు విరుద్ధమని గాని పరిశోధకుడు ఆలోచించడు. పరిశోధనకు కావలిసింది సత్యమొక్కటే. శ్రీశ్రీ అన్నట్టు రేఖదాటితే గొల్లుమనేది మూర్ఖులు, మతఛాందసులు. కావలసిందల్లా ప్రశ్నలే. ఎన్ని ప్రశ్నలు వేస్తే అంత మంచిది. సందేహాలు సత్య పరిశోధకుని ఊపిరి. ప్రశ్నలే పరిశోధనకు ప్రాణం.

షెల్లీ గురజాడ అన్నారు. 'మంచి గతమున కొంచెమేనోయ్' అని. కాని ఏ జాతి గూడా సంపూర్ణంగా తన సంప్రదాయాన్ని వదిలి మనుగడ సాధించలేదు. మనం పైన చెప్పుకున్న విషయాలు మన పూర్వ సంప్రదాయాలకు ఏ విధంగానూ భిన్నమైనవి, వ్యతిరేకమైనవి కావు. ఉపనిషత్తుల నిండా ప్రశ్నలే. ముఖ్యంగా జాబాలి వృత్తాంతం చెప్పుకోదగినది. జాబాలి తల్లి తన కొడుకుతో అతని తండ్రి ఎవరో నిర్ధారణగా చెప్పజాలనని చెబుతుంది. ఆ మాట జాబాలి గురువుకు చెబితే జాబాలే నిజమైన బ్రాహ్మణుడని మెచ్చుకొన్నాడు గురువు. బెర్ట్రాండ్ రసెల్ కూడా తన ఆత్మకథలో తన తల్లికి పరపురుష సంబంధం ఉన్నట్టు రాసుకొన్నాడు. సత్యపరిశోధకుని నిష్ఠ కఠోరమైనది.

సత్యమైనను అప్రియమాడరాదు అన్న మనుధర్మము సత్యసంధునికి అంగీకారయోగ్యము కానేరదు. ఎరాస్మస్ అన్నట్లు పాఱను పాఱయే అనవలె గాని, గడ్డపాఱ యనుట గాని, గుండు సూది యనుటగాని సత్యసంధునికి తగనివని. నుదుట స్తోత్రము, వెనుక ఎద్దేవ త్రికరణశుద్ధి లోపముచే సదా బాధింపబడియెడి సత్యదూరునకు మాత్రమే చెల్లును.

మన భక్తియోగం మన జ్ఞానాన్ని బలహీనపరచడానికి తోడ్పడింది. భక్తియోగంలో ప్రశ్నలకీ, సందేహాలకి తావులేదు. పదవులకి, అంతస్థులకి, అధికారాలకి పట్టం గట్టుతుంది భక్తియోగం. కృష్ణపరమాత్మ తన ఆధిక్యతను నిరూపించుకోడానికి అర్జునుని పైన భక్తియోగం ప్రయోగించాడు. మూఢ నమ్మకాలతో, అర్థరహితమైన కర్మకాండతో గాని భక్తియోగం మనజాలదు. కాని హేతువాదం జ్ఞానానికి పట్టు. జ్ఞానంలో నిరూపణ లేకుండా ఆధారం లేకుండా తీర్పు ఉండదు.

''మార్క్సిజం సత్యాన్ని గుర్తించదు. అందుచేత నేను దానిని ఆమోదించను'' అని బోరిస్ పాస్టర్‌నాక్ డాక్టర్ ఝువాగో నవలలోని ఒకే పాత్రచేత అనిపించాడు.

హిరణ్యాకశివుకు మహాజ్ఞాని. చార్వాకుని కంటె కూడా తెలివైన వాడు. భౌతికవాది. 'భగవంతుడు ఎక్కడ ఉన్నాడు?' అని ప్రశ్నించి సాక్ష్యాధారాల కొరకు వెతుకుతాడు. 'అంతేకాదు' సార్వభౌమాధికారం అవిభాజ్యం' అని ప్రకటించి గొప్ప రాజ

కీయ సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడు. ఒక ఒరలో రెండు కత్తులు ఇమడనట్టే భ మీద రెండు ప్రభుత్వాలు అధికారాన్ని ఎలా చలాయిస్తాయి? విష్ణువు ఆధిపత్యాన్ని అంగీకరిస్తే హిరణ్యకశివుని ప్రభుత్వం ఏమి కావాలి? అందుకని తన రాజ్యాధికారాన్ని రక్షించుకోవడానికి స్పష్టమైన రాజకీయ సిద్ధాంతం ప్రాతిపదికగా విష్ణువుతో పోరాడాడు హిరణ్యకశివుడు. 16వ శతాబ్దంలో పోప్‌తో పోరాడిన ఎనిమిదవ హెన్రీ సరిగా ఇదే సిద్ధాంతంపై ఆధారపడి తన అధికారాన్ని చలాయించాడు. అధర్మయుద్ధం జరిపి అధికారాన్ని సాధించుకొన్న ధర్మరాజును హర్షించి హిరణ్యకశివుని దూషించడం ఎలా సహేతుకమౌతుంది? బైబిల్‌లోని కెయిన్ ఎలా మొట్టమొదటి హంతకుడో అలాగే ప్రహ్లాదుడు తొలి రాజద్రోహి. అందుకే మనకున్న స్థిరమైన విశ్వాసాలను కూడా ఎప్పటికప్పుడు ప్రశ్నించుకొంటూ ఉండాలి. కొత్త సత్యాలను వెతుకుతూ పోవాలి.

మన జాతీయ నైతిక జీవనం బ్రిటిషు వారి కాలంలో సర్వనాశనమై పోయింది. ఈనాడు మనకు కనిపించే అవినీతి, లంచ గొండితనంవంటి దుర్గుణాలకు కుంఫినీ పరిపాలనలోనే అంకురార్పణ జరిగింది. పెట్టుబడిదారీ విధానంలోని ధనకాంక్ష వంటి చెడు లక్షణాలే మనదేశానికి అబ్బాయిగాని పోటీపడి ఉత్పత్తి చేయడం, చట్టబద్ధమైన పాలన, నిజాయితీగా నిష్పక్షపాతంగా వ్యవహరించటం వంటి గొప్ప గుణాలు లేశమైనా సంక్రమించలేదు. దేశంలోని పెట్టుబడిదారులు ఎగుమతుల ద్వారా సంపాదించిన డబ్బంతా స్విస్ బ్యాంకులలో దాచేసుకొంటే ఈ దేశం ఏమిగాను? అన్నది మన కేపిటలిస్టుకు అందని ప్రశ్న.

ఇపుడే కాదు, పూర్వం కూడా మన జనబాహుళ్యానికి చిత్తశుద్ధి లేదనడానికి దాఖలాలు కనిపిస్తున్నాయి. చిత్తశుద్ధిలేని పూజల్ని ఆత్మశుద్ధిలేని ఆచారాలను ప్రస్తావించి వేమన వాటిని దుయ్యబట్టాడంటే ఆనాటి సంఘంలో – ఆ రెండూ లోపించి ఉంటాయని అర్థం చేసుకోవాల్సి వుంటుంది. సృష్టికి ప్రతిసృష్టి చేయగలిగిన విశ్వామిత్రుడంతటి వాడు హరిశ్చంద్రుడంతటి రాజు చేత అబద్ధం ఆడించడానికి ప్రయత్నించాడంటే ఆ రోజుల్లో అబద్ధం ఆడడం సర్వసాధారణ విషయంగా తోస్తుంది. అదే అసంభవమైతే అసలా పందానికి అర్థం ఏమిటి?

మన పూర్వ సాహిత్యం చూడండి. అన్నీ అభూత కల్పనలే. నమ్మ శక్యంకాని వర్ణనలే. మనం చచ్చిన వాడిమీద సానుభూతి, బ్రతికి ఉన్నవాడి మీద విశ్వాసం ప్రకటిస్తూ ఉంటాము. మరణించిన వాడెవరైనా అతడిని జాతికి మార్గదర్శకుడుగా అభివర్ణిస్తూ ఉంటాము. పిహెచ్.డి పట్టా ప్రదానం చేసినప్పుడు కూడా సభలు జరిపి మర్యాదలు చేయడం మనకే చెల్లుతుంది. గౌరవ బిరుదులు పొందినప్పుడు కూడా సభలు జరిపి, సన్మానించడం మనకే తగుతుంది. కిరాయికి సన్మానాలు ఏర్పాటు చేసే సంస్థలు హైదరాబాద్‌లో ఉన్నాయని వినికిడి. ఎన్నికల పిటిషన్ను అనుమతించడాన్ని కూడా చరిత్రాత్మకమైన విషయంగా వర్ణించే దుస్థితిలో ఉన్నాము మనం.

సత్య పరిశోధకుడు 'సత్యం మినహా వేరు వొల్లను' అని శపథం పూనాలి. అది మహాత్ముని శపథం. మహాత్ముని మార్గం. బుద్ధ దేవుని మార్గం.

# ప్రధాని నెహ్రూ ప్రేమలేఖలు


నేను చదివిన పుస్తకం

రవీంద్రనాథ్

ఆలపాటి

***Edwina Mountbatten:***
***"A Life of her own"***
***By Janet Morgan***

శరీరానికి శరీరం రాసుకుంటే అది మలిన శృంగారం, అలా రాసుకోకపోతే అది అమలిన శృంగారం అంటారు రాయప్రోలువారు. ఈ రెండో దానినే ''ప్లెటోనిక్ లవ్'' (ప్లేటో ప్రేమ) అంటారు. ఈ ప్లేటో ప్రేమకు రెండర్థాలున్నాయి. మొదటి అర్థం: సౌందర్యారాధన. ఇది మొదట్లో వ్యక్తిమీది శారీరక ప్రేమతో ఆరంభమై ఆ తరవాత ఆధ్యాత్మిక, ఆదర్శ సౌందర్యారాధనగా పరిణామం చెందుతుంది. రెండో అర్థం: స్త్రీ [illegible]షుల మధ్య లైంగిక సంబంధంలేని సన్నిహిత సంబంధం. రెండో అర్థాన్ని దృష్టిలో ఉంచుకొ[illegible] స్త్రీ పురుషుల స్నిగ్ధ సంబంధాలను పరిశీలించినా, ఆ సంబం[illegible] లేకపోవచ్చుగాని, అవి ''రాగ రంజితం'' కాకుండ ఉం[illegible] వీలు లేదు. [illegible]నవానుభవం పలికే సత్యం. స్త్రీ పురుషుల సంబంధాలలో ఏ [illegible]నా 'వేడి' '[illegible]' లేకుండా ఉండదు. ఈ వేడి, తడి ఎప్పటికి వెలుతురును చూడ[illegible]వచ్చు[illegible] సంబంధం నిలవదు. మనో విశ్లేషకుడు సుధీర్ కాకర్ మరోమెట్టు [illegible] 'కామ[illegible]' (Erotic Charge) లేని సంబంధమే లేదు పొమ్మన్నాడు. [illegible] లక్ష్యాన్ని చేరుకోలేక పోవచ్చుకాక! ఇటువ[illegible] కామావేశం [illegible] (మాటల్లో తృప్తి), ఉత్తర ప్రత్యుత్తరాలలో, కౌగిలింతలలో అభివ్యక్తమవుతుంది. తీరని [illegible] అంతర్హితంగా ఉన్న సంబంధం తీరిన కోర్కెతో ఉన్న సంబంధం కంటె దీర్ఘకాలం కొనసాగుతుంది. నెహ్రూ-ఎడ్వినా మౌంట్‌బాటెన్ల సంబంధాన్ని పరిశీలించ బోయేముందు మరొక ప్రాథమిక సత్యాన్ని గూడ మనం దృష్టిలో ఉంచుకోవాలి.



''నా హృదయంలో నీకు తప్ప మరొకరికి చోటు లేదు'', అంటాడో ప్రియుడు, అంటుందో ప్రేయసి. ఇది నిజమా? మనిషి ఒకరిని మించి ప్రేమించలేడా? సంపర్కం పెట్టుకోలేడా? మనలను మనం మోసగించుకోకపోతే మనిషి ఎంతమందినైనా ప్రేమించగలడు. ఎంతమందితోనైనా సంపర్కం పెట్టుకోగలడు. ఆ సామర్థ్యం మనిషికి ఉంది. అయితే సామాజిక నీతి, విలువల దృక్కోణం నుంచి చూసినప్పుడు ఈ 'ఎంతమందిని', 'కొందరికి' లేదా 'ఒకరికి' పరిమితం చేయవలసి రావచ్చు. ఏక పత్నీ, ఏక పతి వ్రతాలను ఆరాధించవచ్చు. అది వేరే విషయం. అందుకనే వాస్తవాలు వేరు, ఆదర్శాలు వేరు.

ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని చూస్తే, నెహ్రూ ఎడ్వినా మౌంట్‌బాటన్‌లు మనుష్యులే కనుక, వారికి ఒకరిని మించి ప్రేమించగల సామర్థ్యం ఉంది కనుక, అవకాశాలు తోడైనాయి కనుక, వారు ''రాగరంజిత ప్రణయాన్ని'' కొనసాగించారు. వారిద్దరి జీవిత చరిత్రలు రాసిన చాలా మంది, వారి సంబంధం 'ప్లేటో ప్రేమ' మొదటి అర్థంలోనా అని ప్రశ్నించి కర్ర విరగకుండా, పాము చావకుండా చెప్పారు.

మరి అసలు వాస్తవం ఏమిటి? ఈ ప్రశ్నకు సమాధానం చరిత్రకారిణి జానెట్ మార్గన్ (Janet Morgan) ఇటీవలే రాసి, విడుదల చేసిన ''ఎడ్వినా మౌంట్‌బాటన్ - ఆమె స్వీయ జీవితం'' అనే గ్రంథంలో చెప్పింది: ''వారి ప్రత్యేక సంబంధం అనురాగపూరిత (Passionate) మైందేకాని లైంగికం కాదు, అభిసారికగానే వుంది'' అని తేల్చి చెప్పింది.

జానెట్ ఇలా చెబుతుంటే, అంతకు కొద్దికాలం క్రితం ఫిలిప్ జైగ్లర్ రాసిన ''మౌంట్ బాటెన్'' గ్రంథంలో - ఎడ్వినా-నెహ్రూల మధ్య పదమూడు సంవత్సరాలు కొనసాగిన సంబంధం సెక్స్ సరిహద్దు రేఖలను దాటిందా? లేదా? అనే ప్రశ్నవేసి దానికి సమాధానంగా

భావకవిత్వం శైలిలో చెప్పుతూ ''వారి మధ్య సంబంధం తీవ్ర కాల్పనిక, ప్రేమైక, విశ్వసనీయ, ఉదార, భావావేశక, ఆధ్యాత్మిక, పరస్పరచర్చ'' అని, ఒకవేళ వారి మధ్య సంబంధం గీత దాటినా అదంత ముఖ్యం కాదన్నాడు.

రాజీవ్ అనుమతితో జానెట్ అతడి తాతగారికి ఎడ్వినా రాసిన ఉత్తరాల పరిశీలనకు పూనుకొన్నది. అలాగే బ్రిటన్‌లోని మౌంట్‌బాటెన్ ఎస్టేట్‌లోని ఆర్కైవ్స్‌లని ఎడ్వినాకు నెహ్రూ రాసిన ఉత్తరాలనుగూడ పరిశీలించింది. ఇలా ఇరువురి ఉత్తరాలను పరిశీలించిన మీదటనే ఆమె, వారిమధ్య సంబంధం 'అలైంగికం' అని తేల్చింది. ఇలా రాసిన ఆమె గ్రంథం వివాదరహితమైంది కనుకనే రాజీవ్ అనుమతి తేలికగా లభించిందని ఒకరు వ్యాఖ్యానించారు.

అయితే కొంతమంది ఈ రకమైన 'అలైంగిక వ్యాఖ్యానాన్ని' జీర్ణించుకోవడానికి సిద్ధంగా లేరు. నెహ్రూతో అతి సన్నిహిత సంబంధాలున్న దౌత్యవేత్త బద్రుద్దీన్ త్యాబ్జీ దీన్ని ఒప్పుకోడు. ''సభ్య సమాజం గర్హించని మేరకు, ప్రజానాయకులు వారి వైయక్తిక జీవితాలను వారి ఇచ్చానుసారం ఎందుకు నడుపుకోకూడదు? ఒక నాయకుడికి లైంగిక జీవితం లేదంటే అతడు అపసామాన్య (abnormal) వ్యక్తి అయి ఉండాలి. మరి నెహ్రూ 'సన్యాసి' కాదు. జీవితాన్ని సుసంపన్నంగా నిండుగా అనుభవించడం చేతనయినవాడు, జీవించినవాడు. అందమైన, తెలివైన, స్వతంత్రమైన, శక్తిమంతమైన ఆడవాళ్ళ సాహచర్యం అంటే నెహ్రూకు ఎంతో మక్కువ.''

జానెట్ ప్రచురించిన గ్రంథంలోని ''ఉత్తరాల భాగాలు''ను చూస్తే, వారి సంబంధం వారికి ఒకప్రక్క ఎంత హర్షాతిరేకం, ఆత్మానందాలను కలిగించిందో, మరోప్రక్క అంత క్లేశాన్ని, తీరని కోర్కెలను, వేదనను మిగిల్చింది. ఎందుకంటే, మనం అలాటి రేఖలను విశ్వసిస్తే, వారి గీతలు ఎప్పటికీ కలవని సమాంతరాలు. లేదా వారున్న పరిస్థితులు - అంటే రాజకీయాలు, వారు ఆక్రమించిన పదవులు - వారి జీవితాలను పెనవేసుకోనీయ లేదు. ఎక్కడో కలసినట్లుగా కనిపించే రైలు పట్టాలు వారి జీవితాలు.

వారి ప్రత్యేక సంబంధం సమ్మోహితం. రాగరంజితం. మొదట్లో అంటే 1948లో రోజుకొక ఉత్తరం రాసుకొనేవారు. ఒక సంవత్సరం తరవాత వారానికి ఒక ఉత్తరం. ఆ తరవాత 1954 నాటికి పక్షానికి కొక ఉత్తరం రాసుకొనేవారు. ఇలా 'కాల దూరాలు' వారిని 'దూరం' చేశాయి. ప్రణయ తాపాన్ని 'చప్ప' బడచేశాయి.

1951లో బొంబాయినుంచి ఇంగ్లాండ్ చేరిన ఎడ్వినా నెహ్రూకు ఒక ఉత్తరం రాస్తూ, ''నా గడియారం ఇంకా భారతకాలమానాన్నే సూచిస్తున్నది.'' ఆ తరువాత కాలం గడిచేకొలది అది ఇంగ్లాండ్ కాలమానాన్ని సూచించి ఉంటుంది.

ఎడ్వినా నుంచి వచ్చిన ఉత్తరాలను ఏ యేడాది కాయేడాది ఒకపెద్ద కవరులో పెట్టి, దానిమీద అవి ఏ సంవత్సరానివో రాసేవాడు నెహ్రూ. ఈ రకం సంవత్సరానికొకటి చొప్పున పది కవర్లు తయారయ్యాయి. ఈ కవర్లు మొదటి సంవత్సరాలకు చెందినవి లావుగా ఉండేవి. చివరి సంవత్సరాల కవర్లు చిక్కిపోయాయి.

నెహ్రూ ఎక్కువగా శ్రమించి అలసిపోయినప్పుడు, ఏకాంతంగా వున్నప్పుడు ఎడ్వినా సాహచర్యం కోసం, ఆమె వత్తాసుకోసం ఆక్రోశించేవాడు. ఆమె ఉత్తరాలు తీసి చదువుకొనే వాడు. అవి అతడి సేదను తీర్చి ఊరట కలిగించేవి.

సమయం చిక్కినప్పుడల్లా నెహ్రూ ఇంగ్లాండ్ వెళ్ళేవాడు. మొత్తం 1950-57ల మధ్య ఎనిమిదిసార్లు వెళ్ళాడు. పర్యటన కాలం అల్పమే అయినా, వారాంతం మాత్రం బ్రాడ్ లాండ్స (మౌంట్‌బాటన్ గృహము)కు వీలు కల్పించబడేది. అటువంటి ఒక వేసవి వారాంతంలో ఎడ్వినా ఆర్టిస్టు శ్రీమతి ట్రాలిన్ ఇంటికిపోతూ వారిద్దరిని చేలకు అడ్డంపడి రావడం చూసింది. వారిద్దరూ ఎంతో హాయిగా కనిపించారు. వారలాకలిసి ఆనందంగా ఉన్న సందర్భానికి మెప్పుకోలుగా ట్రాలిన్ చేయి ఊపి శాల్యూట్ చేసింది. తిరిగి వారిద్దరూ ప్రత్యభివాదం చేశారు.

రోజూ రాత్రిళ్ళు నిద్రకుపక్రమించే ముందు ఎడ్వినా నెహ్రూ ఉత్తరాలను చదువుకొనేది. ఈ అలవాటు ఆమె ఆమరణాంతం కొనసాగింది. ఉత్తర బోర్నియోలో ఫిబ్రవరి 20వ తేదీ 1960వ సంవత్సరం ఆమె తుదిశ్వాస తీసింది. ఆనాడు అక్కడగూడ ఆమె శయనం ప్రక్కన నెహ్రూ లేఖల కట్ట ఉంది.

ఈ ఉత్తరాల గురించిన ఆమె అనుభూతులను ఒక్కసారంటే ఒక్కసారి మాత్రమే తన భర్తకు వెల్లడించింది: ''ఆ ఉత్తరాలను గురించి నేను ఆలోచిస్తున్నాను. వాటిని ఏమి చెయ్యాలి? వాటిని మీరు జీవితాంతం అట్టేపెట్టుకోవచ్చు. ఎందుకంటే అవి నెహ్రూ విశిష్ట లేఖలు. అవి వాస్తవానికి దర్పణాలు, చారిత్రక సాక్ష్యాలు. వాటిల్లో కొన్ని ఉత్తరాలలో అయితే అసలు వ్యక్తిగత విషయాలు ఏమీ లేవు.

మరికొన్ని ఉత్తరాలు ప్రత్యేకార్థంలో ప్రణయ లేఖలే. అవి మా ఇద్దరిమధ్య ఉన్న ప్రత్యేక అపూర్వ సంబంధాన్ని తెలియజేస్తాయి. అందులో ఎక్కువభాగం మామధ్య ఉన్న ఆధ్యాత్మిక సంబంధాన్ని తెలియజేస్తాయి.

''జ'కు నా జీవితంలో అత్యంత అర్థవంతమైన స్థానం ఉంది. ఈ చివరి రోజుల్లో అతడు నాకెంతో 'అయిన'వాడు. నేనూ అతనికి అంతే.''

''నేనూ అతడూ కలుసుకొన్న సమయాలను వేళ్ళమీద లెక్కపెట్టవచ్చు. ఆ కలయికలు అచిరాలు, క్షణికాలు, అందనివి, చక్కనివి. ఏ మానవమాత్రుడైనా రెండోవానిని ఏమేరకు అర్థం చేసుకోగలడో ఆమేరకు నేనూ అతనిని అర్థం చేసుకొన్నాను. బహుశా అతడూ నన్ను అర్థం చేసుకొన్నాడు.''

దీనికి సమాధానంగా ఆమె భర్త మౌంట్‌బాటెన్ ఇలా అన్నాడు:

''నేను మీ ఇద్దరిమధ్య ఉన్న ఆ 'ప్రత్యేక అపూర్వ' సంబంధాన్ని అర్థం చేసుకొన్నానని నీవు గుర్తించినందుకు నాకు చాలా సంతోషంగా ఉంది. నాకు అతడంటే ఉన్న ఆరాధన, మమత, శ్రద్ధ, ఆపేక్షలు మీమధ్య సంబంధాన్ని సుకరం చేశాయి. నేను చాల అదృష్టవంతుణ్ణి. నాలో అనేక లోపాలున్నాయి. కాని భగవంతుడు ఆ లోపాలకు తోడు 'అసూయ' అనే దుర్గుణాన్ని ఏరూపంలోను, ఏమేరకు వాటికి జతచేయ లేదు.''

భారతదేశం వదలి, ఆమె ఇంగ్లాండ్ వచ్చిన తరువాత అనుకొంది: ''చాల బాధగా ఉంది. అంతా అయిపోయింది.'' ఆమెను ''ఇంటి దిగులు'' (భారతదేశం పై గాలి మళ్ళడం) పట్టుకు పీడించింది. ఆమె ప్రతిరోజూ భారతదేశం నుంచి ఏమైనా ఉత్తరాలు వచ్చాయేమోనని హైడ్ పార్క్ మీదుగా తన ఆఫీసుకు వెళ్ళేది. అప్పట్లో ఆ ఉత్తరాలను ఆనాటి భారత హైకమీషనర్ పంపుతూ ఉండేవారు. ఉత్తరం వచ్చిన రోజు ఎంత ఉబ్బిపోయేదో రాని రోజు అంతగాను దిగులు పడేది. ఉత్తరం కోసం ఎంతకాలమైనా వేచి ఉండేదే కాని ఫోన్ చేసేది కాదు. ఎందుకంటే టెలిఫోన్ కాల్ ఒక డజను ఆపరేటర్ల ద్వారా పోవలసి ఉంటుంది. వారందరికి ''సందేశం'' బట్టబయలయ్యే అవకాశం ఉంది. ఒకసారి నెహ్రూ అన్నాడు: ''మీ సందేశం ఢిల్లీ బొంబాయి పూనాల మీదుగా... ఒకటి రెండుసార్లు టెలిఫోన్ ఆపరేటర్లు మీ మాటలను పునరుచ్చరించారు.''

అయితే ఉత్తరాల సంగతి అలాకాదు. వీటిల్లో ఎంత సన్నిహితంగానైనా మాట్లాడుకో వచ్చు. రహస్యాలు చెప్పుకోవచ్చు. ఉత్తరాలుగూడ ''దారితప్పే'' ప్రమాదం ఉంది. అందుకని వాటిని దౌత్య సంబంధమైన సంచిలో పంపేవారు. పైగా కవరుమీద కవరు వేసేవారు. మొదట్లో ఆమె ''ప్రధానమంత్రి గారికి'' అని రాసేది. ఆ తరవాత ఆలోచించుకొని ''అతడికే'' (for himself) అని రాసింది. ఇంకా ఉత్తరాలమీద క్రమసంఖ్య గూడ వేసేది. ఇలా సీరియల్ నంబరు వేయడం వల్ల ఏదైనా ఉత్తరం దారి తప్పితే నెహ్రూకు తెలియడానికి వీలయ్యేది. ఉత్తర ప్రత్యుత్తరాలు అంత పకడ్బందీగా పంపడం జరిగిందంటే వారి మధ్య సంబంధాన్ని నలుగురి నుంచి దాచడానికేనని అర్థం చేసుకోవాలి.

''నేను ఉత్తరాలు చాల 'బిగబట్టుకొని' రాస్తున్నాను,'' అని నెహ్రూ ఓసారి ఎడ్వినాతో అన్నాడు.

ఒకసారి ఎడ్వినా, మౌంట్‌బాటెన్లు అంతకుముందు నివసించిన ప్రభుత్వ గృహంలోకి నెహ్రూ నడిచివెళ్ళాడు. ఆ యింటిని వారు ఖాళీ చేసిన తరవాత, వారికి సంబంధించిన వస్తువులనన్నింటిని తొలగించారు. అయినా నెహ్రూ ఆమెను అక్కడ వున్నట్లు వూహించుకొన్నాడు. అక్కడ గాలిలో 'ఆమె వాసనను' పీల్చాడు. ఆమె ఎక్కడ ఉంది? ఆమెను వెతుక్కుంటూ, ఆమె రాసిన ఉత్తరాలను ఒకసారి చదివాడు: రెండుసార్లు చదివాడు; మూడుసార్లు చదివాడు. ''నేను స్వప్న జగత్తులో లీనమైనాను. ఒక దేశప్రధాన మంత్రికి ఇది తగునా? అలాగైతే నేను యాదృచ్ఛిక ప్రధానమంత్రిని మాత్రమే.....''

మరోవారం రోజుల్లో ఎడ్వినా, మౌంట్ బాటెన్లు అంతిమంగా భారతదేశం వదలి వెళ్ళిపోనున్న సమయమది. "అది అలాగే జరుగుతుంది; అలా జరగవలసి ఉంది. అంతిమ వీడ్కోలు నాటి రాత్రి 'ఏదో బలహీనత నన్ను ఆవరిస్తోంది. ఏదో భయానకత నన్ను పైకొంటున్నది - నీవు వేలకు వేలమందితో చేయి కలిపి ఊపుతుంటే.... మీరు, ఆయన-మీ విధిని అతిక్రమించలేరు. నేను నా 'కర్మను' మీరలేను. కనుక మీరు వేలమందిలో చేయి కలిపి ఊపక తప్పదు. నేను గమ్యరహితంగా చక్రభ్రమణాలు చేస్తున్నాను.

"నేను దేనికోసమైతే ఆక్రోశించానో మీరు దానినంతా నాకిచ్చివేశారు - సుఖం, సంయమనం, అత్యంత క్లేశాలను ఇచ్చారు. దీనికి కారణం మనకు తెలుసు. (దానిని మనం మార్చం)"

"జీవితానికి అనంతమైన శక్తి, లక్ష్యాలు ఉన్నాయి," అని ఎడ్వినా 1949లో నెహ్రూతో అంది. దానికి మన జీవితాలే సాక్ష్యం.

మనం అంతిమంగా ఆలోచించవలసి ఉంది. ఆమె అతడికి ఏమవుతుంది? అతడు ఆమెకు ఏమవుతాడు? ఈ ప్రశ్నలను అర్థం చేసుకోగలిగితే వారి ప్రణయం మలినమా! అమలినమా? అనేది అంత ముఖ్యంకాదు.

నెహ్రూ ఎడ్వినాల అంతరంగ మథనాన్ని అర్థం చేసుకోవాలంటే వారి హృదయ కుహరాలలోకి ప్రవేశించాలి. దీనికి జానెట్ మార్గన్ రాసిన Edwina Mountibatten : A Life of Her Own" అనే గ్రంథాన్ని ప్రతి ఒక్కరూ చదవాలి.

Sunday Times

## Edwina Mountbatten: " A Life of Her Own "

is one guaranteed to make House of Windser wince-for the one authentic national hero it has produced stands revealed as a pathetically vulnerable husband with a wilful promiscuous wife who for the majority of their 38 years together, made his life a via doloroso of humiliation and misery.

From Statesman 4-7-'91

## LOVE LETTERS

Sir, - The Report, "Passion and Longing in Fine Print" (June 27-28), makes me feel indignant that we had a Prime Minister who had an affair with another man's wife. He was so infatuated that he used to write to her every day during 1948.

How disgusting that, in the turbulent years immediately after the partition, Nehru had the time to indulge in such sentimentality! It is not surprising that he made enormous mistakes. His handling of the Kashmir situation is a glaring example.

Nehru could get away with his affairs because of his high position in society. The country can ill-afford another like him. We want men of character, - Yours, etc., KRISHNADAS RAY.

# అవయవాల మార్పిడులు
# వింత పోకడలు

డా. యం. సౌభాగ్యవల్లి

వైద్య శాస్త్ర మనుగడలు వూహాతీతంగా వుంటున్నాయి. పూర్వకాలంలో కుదరని వ్యాధులకు చికిత్సలు జరుగుతున్నాయి. మూత్ర పిండాలు చెడిపోతే మృత్యువు తథ్యమనుకునే మానవుడికి మూత్ర పిండాల మార్పిడిచేసి జీవిత కాలాన్ని పొడిగిస్తున్నారు.

ఆ విధంగానే కార్జము (Liver) పని చెయ్యని రోగులలో కార్జము ముక్కలుగానీ, పూరిత కార్జాన్ని గానీ మార్పిడిచేసి జీవం పోస్తున్నారు డాక్టర్లు.

గుండె మార్పిడులు జరుగుతూనే వున్నాయి. రక్తానికి సంబంధించిన క్యాన్సర్ రోగికి, దాత ఎముకల గుజ్జు (bone morrow) ని ఎక్కించి ఆరోగ్యవంతులను చేస్తున్నారు. మధుమేహానికి పేంక్రియాస్ గ్రంథి మార్పిడీ, గర్భస్రావ పిండ పదార్థాలను వినియోగించే విధానం Parkinson's Disease వచ్చిన రోగులకు వూరట కలిగిస్తున్నాయి.

ఇటువంటి వుత్తేజమైన, వున్మాదం కలిగించే ప్రయోగాలతో డాక్టర్లు బ్రహ్మతో పోటీపడి ప్రతిసృష్టి చేస్తున్నారు.

ఈ ప్రయోగాలు ధనవంతులకు ఆనందం, బీదవారికి ఖేదము, సామాన్య జనబాహుళ్యానికి ఆశ్చర్యం కలుగచేస్తున్నాయి.

వర్థమాన దేశాలలో అవయావాల మార్పిడి కోసం అనేక సంస్థలు వెలిశాయి. అలాంటిదే United net-work for organ sharing అనే Registry అమెరికాలో వున్నది. అందులో ఏ అవయవం మార్పిడికి కావాలో ముందుగా నమోదు చేసుకోవచ్చు. ఈ సంస్థలో యిప్పటికి 23,276 మంది అవయవాల కోసం నమోదు చేసుకున్నారు. సంవత్సరానికి 15,000 మందికి అవయవాలు ఈ సంస్థ కూరుస్తోందిట. ఈ సంఖ్య ప్రతి సంవత్సరం 15% పెరుగుతోంది. అవయవాల మార్పిడికి తగిన అవయవాలు ఎక్కడి నుంచి వస్తాయన్నది తర్వాత ప్రశ్న.

అమెరికాలో ఏదైనా ప్రమాదం అయి వ్యక్తి మరణించగానే ఈ సంస్థలలో టెలిఫోనులు మ్రోగుతాయి. డాక్టర్లు వున్నవాళ్లు వున్నట్లు పరుగులతో విమానాశ్రయం చేరుకుని, హెలికాప్టరు ఎక్కి ప్రమాద స్థలాన్ని మృతుని బంధువులకన్నా ముందు చేరుకుంటారు. ప్రమాద స్థలంలోకి అవయవాల కోతల పండుగ (organ Harvest) చేస్తారు. అందులో మూత్ర పిండాలు కావలసిన వాళ్లూ, గుండె కావలసిన వాళ్లూ, యిలా ఎవరికి ఏ అవయవం కావాలో ఆ విభాగం వారు, ఆ అవయవాన్ని తీసుకుని, వాయువేగంతో కేంద్రాలను చేరుకుంటారు. అక్కడ నమోదు చేసుకున్న వారిలో ఎవరికి ఈ అవయవం సరిపోతుందో పరీక్షించి (Tissue Matching) వారికి ఆలస్యం లేకుండా అమరుస్తారు.

అమర్చిన వారంతా బ్రతుకుతారా? అన్నది మరో ప్రశ్న. అమర్చిన వారిలో సగం మంది గానీ, అంతకు తక్కువ మందిగానీ బ్రతుకుతారని అంచనా. అయినా ప్రజలూ, డాక్టర్లూ జంకరు. ఈ సంస్థలు దిన దినాభివృద్ధి చెందుతున్నాయి. చైనాలో వురి తీయపడిన ఖైదీల శరీరంలోని అవయవాలు మార్పిడికి తీసుకుంటున్నారట. ఒక కిడ్నీ వెల పదివేల పౌనులు. అమెరికాలో అవయవాల కొరత విపరీతం. ఈ కొరత ఎట్లా తీరుతుంది? మోటార్లు, సైకిళ్లూ, స్కూటర్ల మీద ప్రయాణం చేసే వారి క్షేమం కోసం హెల్ మెట్, Safety belt పెట్టుకోవాలన్న రూలు ఈ సంస్థల వాళ్లకు దుఃఖం కలిగిస్తోంది. ఈ రూలు సడలిస్తే యిష్టం వచ్చిన వేగంతో మనుష్యులు ప్రయాణిస్తే ప్రమాదాలు ఎక్కువ అవుతాయి. అప్పుడు దుర్మరణాల సంఖ్య పెరిగి, అవయవాల పంట పండుతుంది.

అవయవాల మార్పిడి విజ్ఞానం యింకొక అడుగు ముందుకు వెళ్లింది.

కొందరు పసిపిల్లలు పుట్టుకతోనే మెదడులో కొన్ని భాగాలు లేకుండా పుడతారు. వీరు Anencephalic babes. ఇటువంటి పిల్లలు బ్రతికి బట్టకట్టరు. ఈ పిల్లలు ఎలాగూ బ్రతకరు గనుక వీరి అవయవాలు మార్పిడికి వుపయోగించడంలో తప్పు లేదంటారు కొందరు శాస్త్రజ్ఞులు.

ఈ మధ్య జీవన దాతల (Live donars) సంఖ్య పెరుగుతోంది.

1989 సంవత్సరంలో వీరి సంఖ్య 1788 కాగా 1990 నాటికి 15 శాతం పెరిగింది. వీరిలో 1773 మంది మూత్ర పిండాలను తొమ్మిది మంది కార్జమును, ఆరుగురు గుండెలను యిచ్చారు. కొత్త గుండెలను పెట్టుకోడానికి సిద్ధపడి, పాత గుండెను దానం చేసేవారు కూడా ఉన్నారు.

ఈ విధంగా జీవంతో వున్న వారి నుంచి, అవయవాలు తీసుకోడం ధర్మమా? ఇది అధర్మమా అని తర్కించే లోపల ఈ అవయవాల మార్పిడి శాస్త్రం కొత్త (Transplant technology) పంథాలు త్రొక్కుతోంది. అందువల్ల ఏది ధర్మము ఏది అధర్మం అని చెప్పగలిగే స్థితిలో లేదు సంఘం. ప్రస్తుతం చూడ్డం మినహా చెయ్యగలిగింది ఏమీ కనిపించడం లేదు.

గర్భస్రావం తర్వాత శరీరం విసర్జించే పిండం తాలూకు టిష్యూలు వయస్సు ముదిరిన వారిలో వచ్చే Parkinsson's Disease చికిత్సలో వుపయోగపడుతోంది. మధుమేహం పిల్లలలో చంటి బిడ్డల ప్రాంక్రియాస్ గ్రంథి అమరిస్తే జబ్బు నయం అవుతుంది. మేరీలాండ్ లో ఒక డయాబిటిస్ పాప తల్లి ''నా కూతుర్ని ఈ జబ్బు నుంచి రక్షించేందుకు నేను పుట్టని బిడ్డు(un born sibbling) ని త్యాగం చేస్తాను'' అంటోంది.

ఇటువంటి వుదంతాలు జరగకుండా అమెరికాలో గర్భస్రావ పదార్థాలను వుపయోగించే పద్ధతిని చట్టం ద్వారా నిషేధించింది. ఎందుకంటే ఈ శిశు పదార్థాల (Foetal tussues) కోసం గర్భస్రావాలు ఎక్కువ అవుతున్నాయని.

మచ్చుకి అవయవాల మార్పిడి పోకడ, క్రొత్త పంథా త్రొక్కిన వింత గాథ వినండి.

అబీ, మేరీ అయాలా దంపతుల 19 ఏండ్ల కూతురు పేరు అనిస్సా. ఈ పిల్ల రక్త సంబంధమైన క్యాన్సర్‌తో బాధపడుతోంది. ఈ జబ్బు వున్న వారికి ఎముకలోని మూలిగ (Bone marrow) మార్పిడి (Transplant) చేస్తేగాని, రోగి బ్రతికే అవకాశం లేదు.

ఈ దంపతులు అమెరికాలో తమ కూతురికి తగిన ఎముకల గుజ్జు (Bone marrow) కోసం ప్రయత్నించి విసిగిపోయి కుమార్తెను రక్షించుకునేందుకు ఒక పథకం వేశారు.

భర్త పిల్లలు లేకాకుండా చేయించుకున్న ఆపరేషన్‌న్ని తిప్పించు (Reverse) కున్నాడు. మేరీ అయేలా 43 సంవత్సరముల వయసులో గర్భధారణకు నిశ్చయించుకుంది.

1990 ఏప్రియల్‌లో కోర్కె నెరవేరి మరిస్సా అనే పాప పుట్టింది. ఆ పాప బొడ్డులోంచి రక్తాన్ని సేకరించి, గడ్డ కట్టించి దాచారు.

పాపకు 14 నెలలు వచ్చింతర్వాత దాచిన గడ్డ కట్టిన రక్తాన్ని అక్క అనిస్సా రక్తంతో కలుస్తుందో లేదో పరీక్షించారు. అదృష్టానికి కలిసింది. నూటికి 75 మందిలో కలవకపోవచ్చు. City Hope Medical Centre లో సర్జన్ 14 నెలల వయస్సు మనిస్సాకు మత్తు మందిచ్చి, ఒక కప్పు ఎముకల మూలిగ (bone marrow) ని తీసి, అక్క ఎనిస్సాకు ఎక్కించారు. ఈ ఎముకల గుజ్జును ఎనిస్సా శరీరం విసర్జించ వచ్చును. లేదా వుదృతమైన యిన్‌ఫెక్షన్ రావచ్చును.

అదృష్టం కలసి మరిస్సా ఎముకల కార్జం ఎనిస్సాకు సరిపడింది. ఆమె శరీరం దాన్ని స్వీకరించ డంతో ఎనిస్సా ఆరోగ్యం బాగుపడింది.

ఒకపిల్ల చికిత్స కోసం తండ్రి ఆపరేషన్ త్రిప్పించుకొని, తల్లి బిడ్డను కని, ఆ పాప Bone marrow తో పెద్దకూతురి జబ్బునయం చేసుకోడం ఆశ్చర్యం కలిగిస్తోంది కదూ.

అవయవాల మార్పిడికి మృతదేహాల నుంచి అవయవాలను సేకరించడం సమంజసం. కానీ జీవన దాతల (Live donars) దగ్గర నుంచి సేకరించడంలో అనేక సమస్యలు ఉత్పన్న మవుతున్నాయి.

## దాతల ప్రాణాలకి అపాయం లేదా?

అప్పుడప్పుడు దాతల ప్రాణాలు పోయిన వుదంతాలు లేకపోలేదు. ఆరోగ్యంగా వున్న దాతలలో ఒక్కరు మరణించినా, ఈ కార్యక్రమాలకూ, ముఖ్యంగా దాతల కుటుంబాలకూ తీరని నష్టం ఏర్పడుతుంది. అవయవదానం చెయ్యకపోతే బ్రతుకును గదా అన్న వ్యధ జీవితాంతం వారిని బాధపెడుతుంది.

పెన్‌సిల్‌వేనియాలోని Thomos Starzel అనే గొప్ప Liver transplant సర్జన్. ఒక్క ఆరోగ్యవంతుడైన దాత మరణం తర్వాత Liver transplants చెయ్యడం మానేశాడు.

కొందరు ఒక లక్ష అవయావాల మార్పిళ్లలో 20 మంది దాతలు మృతి చెందితే, అది పెద్ద సంఖ్య కాదంటారు. కాని ఆరోగ్యవంతులైన దాతల మృతివల్ల కుటుంబాలలో పెద్ద అఖాతం ఏర్పరుస్తుంది.

అవయవాలు దానం తీసుకున్న వారిని జీవితాంతం దాతకు ఋణపడి వున్నామే అన్న అనుభూతి మనస్సుని అల్లకల్లోల పరుస్తుంది.

కొన్ని సంఘటనలలో కుటుంబ సభ్యుల కోసం దానం చెయ్యకపోతే, ఆ తిరస్కారం కుటుంబ కలతలకు దారితీస్తుంది. కొన్ని సమయాలలో కుటుంబ సభ్యులను బలవంత పెట్టడం కూడా కద్దు.

థామస్ బాస్‌జీ కొడుకు జాన్ పిట్టీకి లూకీమియా (Blood cencer) వచ్చింది. Bone Marrow సరియైనది దొకరలేదు. థామస్ బాస్‌జీ. తనకూ, తన స్నేహితురాలికీ పుట్టిన పిల్లల రక్తం తనిఖీ చేయించడానికి, స్నేహితురాలు నిరాకరించిందని కోర్టుకు వెళ్లాడు. న్యాయస్థానం బలాత్కారంగా పరీక్ష చేయించడం అన్యాయం అని నిర్ణయించి కేసు కొట్టేసింది. తర్వాత జాన్ లూకీమియాతో చనిపోయాడు.

సహృదయంతో దానం చేస్తే పుచ్చుకోడం వొక ఎత్తూ, బలవంతంగా లాక్కోవడానికి ప్రయత్నం చెయ్యడం యింకొక ఎత్తూ. ఆధునిక అవయవ మార్పిడి పరిజ్ఞానంతో, భవిష్యత్తులో మానవ శరీర భాగాలు అంగడులలో అమ్మే రోజులు వస్తాయా? కొన్ని సంవత్సరాల తర్వాత రాముడి మూత్ర పిండాలతో, గోపాలం కార్జంతో, నారాయణ గుండెతో తిరిగే మురళిలాంటి మనుష్యులు కనిపిస్తారు ప్రపంచంలో. అన్నదమ్ములూ స్నేహితులూ 'ఒరేయి నీ కిడ్నీ నాకియ్యరా?' అని బేరం ఆడి యివ్వకపోతే హానిచేసే రోజులు వస్తాయా? అన్న తలంపుతో గుండె దడదడలాడిపోతోంది. ఆగిపోతే మరీ సంతోషం. ఇంకొకరికి అమర్చవచ్చు.

అన్నట్టు మనం వున్నది యిండియాలో గదా; ఆ ప్రమాదం లేదు. మనం అమెరికన్ అంత తీవ్ర వేగంతో పరిగెత్తలేము గనుక. ప్రస్తుతానికి అమెరికాలో జరిగే వింతలు వింటూ ఆనందిద్దాం.

ఈ సాహసోపేత చర్యలు జీవిత ఆశలేని వారికి ఆశ కల్పిస్తున్నాయి. కానీ వీటివల్ల వచ్చే వింత సమస్యలు మనని కలవరపెడుతున్నాయి. కాలగమనంతో వచ్చే అనుభవంతో సమస్యలను అధిగమిస్తా మని కాంక్షిద్దాం.

మేధావుల మెతకలు–6

# ఎర్నెస్ట్ హెమింగ్వే

సేకరణ

– అన్నపరెడ్డి వెంకటేశ్వర రెడ్డి

మేధావులందర్నీ ఒకే తీరులో అర్థం చేసుకోవడానికి వీలు లేదు. ఎందుకంటే మేధావులు గూడ వారి వారి నేపథ్యాలతో ప్రభావితులవుతారు. అందుకని హెమింగ్వేని అమెరికా నేపథ్యంతో చూడాలి.

అమెరికా సాంస్కృతిక నేపథ్యం ఐరోపా సాంస్కృతిక నేపథ్యం కంటె భిన్నమైంది. అమెరికాకు సుదీర్ఘమైన గతం లేదు. అందుకని పూర్వం నుంచి అనువంశికంగా వచ్చిన 'ఆదేశిక సంస్కృతి' గాని, పరిపాలన గాని, మతం గాని లేవు. భారతదేశంలోని నిచ్చెన మెట్ల సంస్కృతి వారికి లేదు. భారత సంస్కృతిలోని 'అహేతుకత' వారికి లేదు. వారి సంస్కృతిలో అసమానతలు లేవు. వారిది హేతు నిర్దేశిత సంస్కృతి. వారి రాజ్యాంగం సమత మీద, స్వేచ్ఛ మీద, సమాజ న్యాయం మీద ఆధారపడింది. అందరికీ సమానావకాశాలు వారి రాజ్యాంగం కల్పించింది. అందుకని అక్కడ జన్మించిన ఏ మేధావికీ ''ఉన్న స్థితిని'' ఎదిరించి ''నూతన వ్యవస్థ''ను స్థాపించాల్సిన అవసరం లేదు.

అయితే వాషింగటన్ ఇర్వింగ్ లాంటి వాళ్లు ఐరోపా సాంస్కృతిక వలస వాదానికి జ్యోతి పట్టారు. అందుకని ఎవరైనా రాల్ఫ్‌వాల్డో ఎమర్సన్ లాంటి వాళ్ళు ఎదురు తిరిగారంటే, వాళ్ళు ఎదురు తిరిగింది ఇటువంటి సాంస్కృతిక వలసవాదానికే. ఎమర్సన్ అమెరికా ఋషి పుంగవుడయ్యాడు. అతడి పుస్తకాల ద్వారా కాక, అతడి ఉపన్యాసాల ద్వారా ఇతడు ప్రఖ్యాతుడు కావడం, 1829లో జోషియా హోల్ బ్రూక్ విప్పారుతున్న జాతికి విద్యాగంధం అంటించడానికి నడిపిన లైసియమ్* (Lyceum) ఉద్యమం-రెండూ ఒకేమాటు జరిగాయి. వీటికి తోడు వాణిజ్య గ్రంథాలయాలు, చర్చావేదికలు, సంఘాలు వెలిశాయి. వీటి అన్నింటి ముఖ్య ఉద్దేశం జనాభాలో అధిక భాగాన్ని వీథుల్లో తిరగకుండ, సెలూన్‌లలో కూర్చొని శుష్క చర్చలు చేయకుండ నిలవరించడానికే. అందుకే అమెరికా జాతి నీతిని, మానసిక వికాసాన్ని కోరినంత తీవ్రంగానే సంపదను కోరింది. నూతన నాగరికతావిర్భావానికి రెండింటి ఆవశ్యకతను అమెరికా గుర్తించింది.

మనం హెమింగ్వేను ఇటువంటి నేపథ్యంలో అర్థం చేసుకోవాలి. ప్రథమ వీక్షణంలో అతడు మేధావిగా కనిపించకపోయినా, కొంచెం నిశితంగా పరిశీలిస్తే, మేధావి కుండవలసిన లక్షణా లన్నీ అతడిలో అసామాన్య స్థాయిలో కనిపిస్తాయి. అతడు అమెరికా జీవితాన్ని పరివర్తించాడు. అతడొక నూతన, వైయక్తిక, సమకాలీన, నైతిక జీవన శైలిని ఆవిర్భవింపజేశాడు. దీని ఆవిర్భావం పూర్తిగా అమెరికాలోనే జరిగినా, ఇది అనేక సంస్కృతులలోకి అనూదితమైంది. అనేక అమెరికన్ దృక్పథాలను సమ్మేళనం చేసి, అతడు దానికి మూల రూపం అయ్యాడు. వోల్టేరు 1750లో ఫ్రాన్స్‌కు, బైరన్ 1820లో ఇంగ్లాండ్ కు సాంస్కృతీ ప్రతినిధులైనట్లు, ఇతడు అమెరికా సంస్కృతికి ప్రతినిధి అయ్యాడు.

---

*లైసియమ్ అనేది అరిస్టాటిల్ విద్యజరిపిన వ్యాయమశాల. అమెరికాలో స్థాపించిన ఈ లైసియమ్‌లు చర్చలు, గోష్ఠులు, ఉపన్యాసాల ద్వారా విద్య వ్యాప్తికి దోహదం చేశాయి. చర్చలు, గోష్ఠులు, ఉపన్యాసాలు జరిపే హాలును లైసియమ్ అంటారు.

హెమింగ్వే 1899లో చికాగో సమీపంలో ఓక్‌పార్క్ సాల్యుబ్రియన్‌లో గ్రేస్, ఎడ్మండ్ హెమింగ్వేలకు జన్మించాడు. వాళ్లిద్దరూ గూడ నూతన అమెరికన్ ఆర్థిక నాగరకతకు ప్రతినిధులే. బాగా చదువుకొన్న వారు. శ్రమజీవులు. ప్రతిభా వ్యుత్పత్తులు కలవారు. సమర్థవంతులు. ఐరోపా వారసత్వ సంస్కృతికి ఒక ప్రక్క కృతజ్ఞత చూపిస్తూనే, దానిమీద అమెరికా సాధించిన అభివృద్ధిని చూసి గర్వించేవారు. ఎడ్మండ్ హెమింగ్వే వైద్యుడు. వేట, తుపాకి ఉపయోగించడం, చేపలు పట్టడం, నావికాయానాలు అతడి హాబీలు. గ్రేస్ చాలా తెలివైంది. సంకల్ప బలం ఉన్న మహిళ. బాగా చదువుకొంది. మంచి గద్యం రాసేది. చిత్రాలు గీసేది. పాడేది. అనేక వాయిద్యాల వాదనంలో ఆమె నిపుణ. పాటలెన్నో రాసి, ప్రకటించింది. మొత్తంమీద వీటన్నింటిని వీరిద్దరూ తమ సంతానానికి అందజేశారు. ఆదర్శవంతమైన తలిదండ్రులు. మతాచారాలను నిశితంగా పాటించేవారు.

అయితే మన హెమింగ్వే తలిదండ్రుల మతాన్ని పరిత్యజించి వారాశించిన బిడ్డ కంటె భిన్నంగా తయారయ్యాడు. తన ప్రవృత్తి, మేధల ననుసరించి, తన దృష్టిలో గౌరవనీయమైన పెద్ద మనిషి అంటే ఎలా ఉండాలో, ఏది మంచి జీవితమో అలా తయారవ్వాలనుకొన్నాడు. అతడి ఆలోచనలలో మతవాసన ఎక్కడా లేదు. 17వ సంవత్సరంలో బిల్, కేటీ (కేటీ తరవాత జాన్‌డాస్ పాసస్ భార్య అయింది) లను కలసిన తరువాత అతడు మతానికి పూర్తిగా తిలోదకాలిచ్చాడు. బిల్, కేటీల నాన్న డాన్, "అసలు క్రీస్తు ఎప్పుడూ పుట్టలేదు" అనే ఒక అద్భుత గ్రంథం రాశాడు. అయితే ఈ సంగతి అతడు తల్లి దగ్గర దాచాడు. ఇరవయ్యో యేట, తన తల్లితో ఒకనాడు, "నేను మంచి క్రైస్తవుణ్ణి కావాలని ఊరికే నసగకు. నేను ఇదివరకటి మీ కొడుకునే. ప్రతిరోజు పండుకోబోయే ముందు ప్రార్థనలు చేస్తూనే ఉన్నాను" అన్నాడు. ఇది మాత్రం పచ్చి అబద్ధం. తల్లిని నొప్పించడం ఇష్టం లేక అలా చెప్పాడు. అంతేగాని అతనికి దేవుని మీద నమ్మకమూ లేదు. పైగా "వ్యవస్థీకృత మతం ఎప్పుడూ అభివృద్ధి నిరోధకమే", అని అతడి నమ్మకం. అతడి మొదటి భార్య హాడ్లే అంది: "అతడు మోకాళ్ళపై వంగడం నేను రెండే రెండు సార్లు చూశాను. ఒకటి మా పెళ్ళి సందర్భంలో. రెండు నా కొడుకుని బాప్టైజ్ చేసినప్పుడు." రెండవ భార్య పాలిన్‌ను సంతోషపెట్టడానికని రోమన్ కాథలిక్‌గా మారాడు. 'A clean well-lighted place,' 'Death in the Afternoon' అనే కథలలో, The Fifth Column" అనే నాటకంలో, మత వ్యతిరేక భావాలకు గుప్పించాడు. రెండవ భార్యను వదిలివేసిన తరవాత కాథలిక్‌ననే నటన గూడ మానివేశాడు.

1920లో ఇటాలియన్ ఫ్రంట్‌లో అంబు లెన్స్ యూనిట్‌లో పనిచేసి తిరిగి వచ్చాక అతడికి ఉద్యోగం దొరకలేదు. నిర్వ్యాపారంగా కాలం వెళ్ళబుచ్చడం తలిదండ్రులకు కోపం తెప్పించింది. ఏ పనీ చేయకుండ ఉండడమంటే అమెరికన్ సంస్కృతిలో, అందులో అతడి తలిదండ్రుల దృష్టిలో, మహాపాపం. అప్పుడు గ్రేస్ ఎర్నెస్ట్ హెమింగ్వేను చీవాట్లు వేస్తూ ఉత్తరం రాసింది. ఆ ఉత్తరం చాలా అందంగా రాసింది:

*"ప్రతి తల్లి జీవితం ఒక బ్యాంక్. ఈ ప్రపంచంలోకి పుట్టే ప్రతిబిడ్డ ఎంత తీసినా తరగని బ్యాంక్ ఎకౌంట్‌తో ప్రవేశిస్తాడు. ఆ ఎకౌంట్ నుంచి బాల్యమంతా బిడ్డ ఊరికే డ్రా చేస్తూనే ఉంటాడు. యుక్త వయస్సు వచ్చేటప్పటికి కొద్దిపాటి పైసలు, సేవలు మాత్రమే ఆ ఎకౌంట్‌లో మిగులుతాయి. వయోజనుడైన తరవాత గూడ ఆ బ్యాంక్ ప్రేమ, సానుభూతు లను అందిస్తూనే ఉంటుంది. ఈ సమయంలో ఎకౌంట్‌లోకి కొత్త డిపాజిట్లు కృతజ్ఞతల*

రూపంలో, తల్లిమీది (పేమాసక్తుల రూపంలో, పూవు, పండు, దుస్తులు, ముద్దుల రూపంలో జమ చెయ్యాలి. ఆవిధంగా ఎకౌంట్‌ను మంచి స్థితిలో ఉంచాలి. నా కొడుకు కంటె చేతగాని వాజమ్మల నుంచి వారి తల్లులకు ఇవన్నీ లభిస్తున్నాయని నాకు తెలుసు. బిడ్డా! నీవు నీవు కా. సోమరి తిరుగుళ్ళ విషయ వాసనలకు దూరంగా జరుగు. నీ అందమైన ముఖంతో వ్యాపారం చేయడం మానుకో. దేవుని యెడల నీ విధుల విస్మరించకు. ఇలా చేయకపోయావో నీ బ్యాంక్ ఎకౌంట్ వట్టిపోతుంది.''

ఈ ఉత్తరానికి ఆమె మూడు రోజులు మెరుగులు పెట్టి, అతడికి స్వయంగా తానే ఇచ్చింది. దీనితో అతడికి తల్లి అంటే ఉన్న ఆ కాస్త గౌరవం కూడా పోయింది. తల్లి కూడా శత్రువయింది. తల్లిని నిజంగా ద్వేషించిన వాడు నాకు అతడే కనిపించాడని డాన్ పాసోస్ అన్నాడు. తల్లిని లంజ అని తిట్టిన వాణ్ణి అతణ్ణే చూచాను అని ఆ తరవాత జనరల్ లాన్ హామ్ అన్నాడు. ఈ మాతృ ద్వేషాన్ని అతడి రచనలు వివిధంగా ప్రతిబింబించాయి. అతడు తల్లిని, కుటుంబాన్ని వదిలి, 'Toronto Star' అనే పత్రికకు ఐరోపా విలేకరిగా ఇతర దేశాలకు వెళ్ళిపోయాడు. సాహిత్యంలో అతడు పరిపూర్ణతను సాధించడానికి కారణం అతడి మాతృద్వేషమే. ఏది రాసినా తల్లిలా రాయకూడదనే నిర్ణయానికి వచ్చాడు. తల్లి రాసే ''నీరసాలంకారిక శైలి'' (Stale rhetoric style) కి తాను వారసుడు కారాదనుకొన్నాడు.

1922లో పారిస్ మేధావుల మధ్యకు వచ్చి వాలాడు. ఫోర్డ్‌మడాక్స్ ఫోర్డ్‌కు సాహితీ ప్రతిభ ఎక్కడ ఉన్నా దానిని వాసన పట్టే సామర్థ్యం ఉంది. లారెన్స్, నార్మన్ డగ్లస్, విండ్ హామ్ లెవిన్, ఆర్థర్ రాన్‌సమ్‌లను, ఇంకా ఇతరులను వెలికి తెచ్చినవాడు అతడే. 1923లో "Transatlantic Review" మొదటి సంచికను ప్రకటించిన అతడు, ఇజ్రాపౌండ్ సిఫారసుపై హెమింగ్వేను పార్ట్‌టైమ్ అసిస్టెంట్‌గా వేసుకొన్నాడు. హెమింగ్వే దృష్టిలో పోర్డు నూతన రచయితలకు, నూతన సాహితీ ప్రక్రియలకు తగు ప్రోత్సాహం యివ్వడం లేదు. ఒకసారి పోర్డ్ అమెరికా యాత్రకు వెళ్లినప్పుడు, హెమింగ్వే ఇదే సమయం అని, జులై, ఆగస్టు సంచికలను అమెరికన్ సాహితీ ప్రతిభతో నింపివేశాడు. ఫోర్డు తిరిగి వచ్చిన తరవాత, తాను ఇన్నాళ్లుగా ఆ పని చేయలేనందుకు సిగ్గు పడుతున్నాను, చింతిస్తున్నాను అన్నాడు.

తలిదండ్రుల మత, నీతి సంస్కృతికి ఆలవాలమైన ఒక ఆభాసిక ప్రపంచానికి తాను వారసుడనయ్యానని, ఆ ప్రపంచాన్ని తొలగించి దాని స్థానంలో వాస్తవమైన ప్రపంచాన్ని ప్రతిష్ఠించాలనీ హెమింగ్వే భావించేవాడు. మరి ఈ వాస్తవం ఎటువంటిది? తలిదండ్రుల నుంచి వచ్చిన క్రైస్తవ శృతి కాదు. అన్యులు ప్రతిపాదించిన, గత కాలానికి చెందిన, లేదా సమకాలానికి చెందిన ఏ రకం మత సత్యమూ కాదు. ఆ ప్రతిపాదనలు ఎంత గొప్పవైనా తాను దర్శించిన, అనుభూతి చెందిన, వాసన చూసిన, రుచి చూసిన సత్యం అది. 'అసలు రాయడం ఎలా?' అనే విషయాన్ని గురించి అతడు "A movable Feast", "The Green Hills of Africa", "Death in the Afternoon", "By-line" లలో అక్కడక్కడా చర్చించాడు. కాల్పనిక రచనను అతడు ఇలా నిర్వచించాడు: ''నీ ఉద్వేగానికి నాంది ఏమిటో, ఎక్కడో తెలుసుకో. నీకు ఉత్తేజాన్ని ఇచ్చిన చర్య ఏదో గమనించు. దానిని స్పష్టంగా, పాఠకుడు గూడ యథాతథంగా దర్శించగలిగేట్టు రాయి. క్లుప్తంగా, ముప్పెతంగా, సరళంగా, బలమైన క్రియాపదాలతో, వ్యర్థపదాలు లేకుండ, చిన్న చిన్న వాక్యాలతో రాయి. గద్యం, శిల్పం గృహాభ్యంతరాలంకరణం కాదు. తళుకు బెళుకుల ఆహార్యం కాలం చెల్లింది. నన్ను

పౌండ్ ఎంతగానో, ఎవరికంటె గూడ ప్రభావితం చేశాడు. విశేషణాలను నమ్మవద్దని నాకు నేర్పిన వాడతడే.''

అతని రాత స్వయంభువు. ఈనాడు అతడి ప్రభావం సోకని సాహిత్యాన్ని మనం చూడం. అయినా అతడు 1920ల్లో గుర్తింపు కోసం నానా తంటాలు పడవల్సి వచ్చింది. పెద్ద పెద్ద పత్రికలు ఆయన్ను పట్టించుకోలేదు. బ్రహ్మాండమైన అతడు రాసిన ''అపరాజితులు'' (The Undefeated) అనే కథను 1925లో గూడ 'The Dial' అనే పత్రిక ప్రచురించ నిరాకరించింది. అప్పుడు పెద్ద పెద్ద రచయితలంతా ఏమి చేస్తారో అతడూ అదే చేశాడు. తనకు కావలసిన మార్కెట్టును తాను సృష్టించుకొన్నాడు. తన అభిరుచులను పాఠకులకు అంటించగలిగాడు.

1925లో ''In our Time'' ప్రచురణతో అతడి ఖ్యాతి దశదిశల వెలిగిపోయింది. దీనిని ఎడ్మండ్ విల్సన్, కళాత్మక ప్రతిష్ఠను ఇనుమడింప జేసేదానిగా, మౌలిక రచనగా పొగిడాడు. ఆ తరవాత వచ్చిన రెండు విషాద నవలలు ''The Sun Also Rises'' (1926), ''A Farewell to Arms'' (1929) అతడిని ఆకాశానికెత్తాయి. మొత్తం అతడు రాసినవాటిలో కెల్ల ''A Farewell to Arms'' గొప్ప నవల.

చాలమంది మేధావులకు వలె, ఇతడూ తన స్వంత డబ్బా వాయించుకోవడానికి ప్రాముఖ్యం ఇచ్చాడు. గతంలో చాల అచ్చివచ్చిన ''కాల్పనిక మేధావి ప్రతిమ'' మెత్తని వెల్వెట్ లాంటి, మృదు విశ్రాంతలతో గూడిన ప్రతిమ — కు వ్యతిరేకం ఇతడి ''మగపురుష'' (He man) ప్రతిమ— సఫారి సూట్లు, తుపాకులు! గోపురం లాంటి టోపీ, పొగాకు, విస్కీలతో గూడిన ప్రతిమ — కంట్లోపడే ఆహార్యాన్ని ప్రజలలోకి చొప్పించాడు. 1940ల నాటికి హాలీవుడ్ మగ తారలను మించి అన్ని పత్రికలలోను అతని ఫొటోలు పడ్డాయి. అతడు ఇచ్చినన్ని ఇంటర్వ్యూలు, ఫొటోలకు పోజు లివ్వడాలు చరిత్రలో మరొకరు చేసినట్లు కానరారు. అతడి తెల్లని బవిరి గడ్డం టాల్‌స్టాయ్ గడ్డం కంటె ప్రాచుర్యం పొందింది.

''మంచి రచయితలంతా బాగా అబద్ధాలాడతారు. ఇది వారికి అసహజమూ కాదు, కొత్తా కాదు. అసలు వారి వృత్తే అంత. కాకపోతే ఒక అబద్ధాన్ని కల్పన చేస్తారు. ''Art is illusion'' కళ భ్రమజనకం. తరచుగా వాళ్ళు అనుకోకుండానే, అచేతనంగానే అబద్ధాలు చెబుతారు. ఆ తరవాత వాటిని 'గాఢ చింత'తో జ్ఞాపకం చేసుకొంటూ ఉంటారు,'' అని Hemingway's Readings లో మీరు చూడవచ్చు. ఇది అతనికి గూడ వర్తిస్తుంది. ఇకపోతే మామూలు అబద్ధాలు సరేసరి. తన ప్రచురణకర్త అయిన ఛార్లెస్ స్క్రైబ్‌నర్‌కు 1949లో ఒక నోట్ పంపాడు. అందులో ఇలా ఉంది: ''నా ఏభైయ్యో జన్మదినోత్సవం జరుపుకోవడానికి మూడుసార్లు సంభోగం చేశాను. పది పావురాలను పడగొట్టాను. ఒక కేసు పైపర్ హైడ్ సిక్ బ్రట్ తాగేశాను. సాయంత్రమంతా పెద్ద చేపను పట్టడానికి సముద్రమంతా గాలించాను''. ఇది అబద్ధం.

ఒకసారి తలిదండ్రులకు, తాను మే మార్ష్ అన సినీనటిని పెళ్ళాడబోతున్నానని చెప్పాడు. వాస్తవానికి అతడెప్పుడూ ఆమె ముఖమైనా చూసి ఎరగడు. 'Birth of a Nation'' అనే సినిమాలో ఆమె ముఖాన్ని చూశాడు. అంతే. ఈ అబద్ధాన్ని తలిదండ్రులకే కాదు కనాస్ నగరంలోని తన సహచరులకు ఇంకొంత కలిపి చెప్పాడు. S 150 లతో ప్రధానపు ఉంగ ఇచ్చానని చెప్పాడు. మార్కెట్టులో ఒక పెద్ద చేపను కొనుక్కొని తెచ్చి, దాని

సముద్రంలో పట్టి తెచ్చినట్లు చెప్పాడు. తాను ముష్టియుద్ధ వీరుణ్ణని, ఆ యుద్ధంలో తన చేయి దెబ్బ తిందనీ చెప్పాడు. తనకు ఇండియన్ స్త్రీలతో సంబంధం ఉందనీ వారిద్వారా తనకు కూతుళ్ళు ఉన్నారని చెప్పుకొన్నాడు. అతడి ''స్వీయచరిత్ర'' (A Movable Feast) పైకి నిర్వ్యాజంగా కనిపించినప్పటికీ, రూసో "Confessions" లా నమ్మడానికి వీలులేనిది. మొదటి ప్రపంచ యుద్ధాన్ని గురించి గూడ అతడనేక అబద్ధపు రిపోర్టులను పంపాడు.

ప్రచ్ఛన్న ప్రపంచం (underworld) లోని వేశ్యలు, తార్పుడుగాళ్ళు, విటులు, పోలీసు ఇన్ఫార్మర్‌లతో సంబంధాలు పెట్టుకొనే అలవాటు అతడికి ఉంది. వీళ్ళను ఉపయోగించుకొని నాజీల ఆట కట్టించడానికి ఏదో ఒకటి చేయాలని తన స్నేహితుడైన అమెరికా రాయబారి స్ప్రూయిలె బ్రాడెన్‌ను నమ్మించాడు. "Crook Factory" అని అతడు పిలుచుకొన్న ఈ ఏర్పాటుతో అతడు ఒక్క నాజీ గూఢచారిని గూడ పట్టివ్వ లేకపోయాడు.

ఇతడి స్నేహాలు గూడ ఎక్కువ కాలం నిలిచేవి కావు. స్నేహాల కంటె స్వనీతికి, కాల్పనిక రచనకు ఎక్కువ విలువ నిచ్చేవాడు. చాలమంది మేధావులకు లాగే ఉదాహరణకు రూసో, ఇబ్సెన్‌లకు లాగా తోటి రచయితలతో తగవులు విషమంగా ఉండేవి. రచయితలుగా వారు పొందిన పేరును చూసి ఓర్వలేక పోయేవాడు. 1937 నాటికి తనకు పరిచయం ఉన్న రచయితలందరితో తగవు పడ్డాడు. దీనికి ఒక్క మినహాయింపు ఉంది. అది ఇజ్రాపౌండ్ స్వీయచరిత్రలో ఇతడిని అభిమానిస్తూనే రాశాడు. తోటి రచయితల యెడ పౌండ్ కు ఉన్న నిస్వార్థ కరుణను మెచ్చుకొన్నాడు. 1945లో పౌండ్ ను దేశద్రోహి నేరం క్రింద గాస్ చేంబర్‌కు వెళ్ళకుండ, అతడప్పుడు మతిభ్రంశ స్థితిలో ఉన్నాడని వాదించి, తప్పించాడు.

జేమ్స్‌జాయిన్‌తో గూడ అతడు తగవు పడలేదు. బహుశ అతడితో తగవు పడే అవకాశం లేకనో, అతడి కృతులను అభిమానించడం వల్లనో, ''సజీవులైన రచయితలలో కెల్ల నేను గౌరవించేది ఇతడినే'' అన్నాడు. ఇక మిగతావారందరితో తగవే. ఉదాహరణకు స్వీయచరిత్రలో విండమ్ లెవిన్ (Wyndham Lewis) ను గురించి ఇలా రాశాడు: ''లెవిన్ నాస్టీగా కనిపిస్తాడు... అతడి కళ్ళు చూస్తే, మానభంగం చేయడంలో పరాజితుడైన వాని కళ్ళలా ఉంటాయి''. ఇలా రాయడానికి కారణం లెవిన్ అతడిని సాహితీ పరంగా విమర్శించాడు.

అదే గ్రంథంలో స్కాట్ ఫిట్జ్‌రాల్డ్, ఇతడి భార్య జెల్డా గురించి మరికొన్ని అబద్ధాలు రాశాడు: ''నేను నా భార్యను తప్ప అన్య స్త్రీని ఎరుగను. నా శరీర నిర్మాణాన్ని బట్టి నేను ఏ స్త్రీని సుఖపెట్టలేనని నా భార్య అంది. ఇది ఆమెను కుంగదీసింది' అని ఫిట్జ్ రాల్డ్ తనతో అన్నాడని, ఆ తరవాత వారిద్దరు (ఫిట్జ్‌రాల్డ్ హెమింగ్వేలు) పురుషుల గదిలోకి వెళ్ళినట్లు, అక్కడ ఫిట్జ్‌రాల్డ్ తన అంగాన్ని తనకు చూపించినట్లు, 'దానికేం అది బాగానే ఉందని,' తాను ప్రోత్సాహంతో మాట్లాడానని రాశాడు.'' ఇదంతా కల్పితమేనని జెల్డా ద్వారా తెలిసింది.

అమెరికన్ నవలాకారుడు డాస్ పాసోస్‌తో తగవు పడ్డాడు. దీనికి కారణం అసూయ. పాసోస్ అప్పులు ఎగవేసే బాపతని, అతడి భార్య దర్శనలాలసి (ఇతరులను నగ్నంగా, రతిలో చూడడం వలన కామతృప్తి పొందేవారు) అని వర్ణించాడు. ఇంకా పాసోస్‌ని సభ్యమ్మన్యుడని (సభ్యత లేకపోయినా సభ్యుడుగా కన్పడే వాడని), 'లంజకొడుకు' అని తిట్టాడు. ఈ విషయాలన్నింటిని To Have and Have not (1937)లో చొప్పించాలని చూస్తే పబ్లిషర్ న్యాయపరమైన చిక్కుల కారణంగా వాటిని ఒప్పుకోలేదు.

ఇక వైవాహిక జీవితం మాటకొస్తే, కాపురాన్ని ఎలా చెడగొట్టుకోవాలో అతడికి మరొకరు నేర్పక్కరలేదు. స్త్రీల జుట్టు అతడికో సమస్య. ఆ జుట్టు మరీ పొట్టిగా ఉంటే అది అతని మీద "పీడా అనియంత్రిక భావం"గా పనిచేస్తుంది. దీనికి కారణం వాళ్ళమ్మ అతడికి బాల్యంలో చాలా కాలం వరకు మగవాళ్ళ దుస్తులు వేయలేదు. అతడి జుట్టు తీయించలేదు. మొత్తంమీద ఈ కారణాలతో, స్త్రీలు అతడికి అణిగి మణిగి ఉంటే తప్ప, వాళ్ళతో దీర్ఘకాలం నాగరక సంబంధం పెట్టుకోలేక పోయాడు. తన కుటుంబంలో అతడికి నచ్చింది తన చెల్లెలు ఉరుసుల. ఎందుకంటె ఆ అమ్మాయి అతడిని ఆరాధించేది. రాత్రిళ్ళు అతడు ఆలస్యంగా వస్తే, అతనికి భోజనం పెట్టడానికి ఎదురు చూస్తూ, జోగుతూ మెట్ల మీద కూర్చొనేది. "నాతో పాటు తాగేది. నాతో పడుకొనేది, నన్ను ఒంటరితనం బాధించనీయకుండా. నన్ను నిద్రబుచ్చి ఆ తరవాత వెళ్ళేది" అని రాశాడు ఆర్థర్‌కు రాసిన ఉత్తరంలో. బహుశా ఇదీ కల్పన కావచ్చు. ఆదర్శ స్త్రీ అంటే అలా ఉండాలని అతడి ఊహ. ఇది నిజమైనా అబద్ధమైనా అటువంటి 'ఆదర్శ స్త్రీ' అతడికి దొరకలేదు.

ఇరవయ్యో శతాబ్ది ప్రమాణాల ప్రకారం అతని నలుగురి భార్యలలో ముగ్గురు మాత్రం అసాధారణ దాసభావంతోనే అతడితో గడిపారు. అయినా ఆ 'దాస్యం' అతనికి చాల లేదు. అతనికెప్పుడూ 'కొత్త రుచులు' కావాలి. వైవిధ్యం నాటకీయత కావాలి. మొదటి భార్య హాడ్లీ రిచర్డ్‌సన్. హెమింగ్వే కంటె ఎనిమిదేళ్ళు పెద్దది. బాగా ఉన్నావిడ. బహు అందగత్తె. మొదటి బిడ్డ జాక్‌ను కన్నాక ఆమె బాగా ఒళ్ళు చేసింది. ఆ పెరిగిన ఒంటిని ఎంత తగ్గించుకోవాలన్నా ఆమెకు సాధ్యపడలేదు. అతడి రచన అమ్మకాలు పెరిగే వరకు ఆమె డబ్బుతోనే జీవించాడు. ఇప్పుడు డబ్బు అవసరం తీరిపోయింది. ఆమె లావైపోయింది. ఆమె సమక్షంలోనే ఇతర స్త్రీలను ఒళ్ళో కూచోబెట్టుకొని లాలించేవాడు. దీనికి అతడికి ఏ నీతి నియమాలు అడ్డు వచ్చేవి కావు. ఉదాహరణకు "The Sun Also Rises" లో బైట్ ఆష్లేగా రూపు దిద్దుకొన్న Twysden ను అలాగే చేశాడు. తరవాత పాలిన్ ఫైఫెర్ అనే ధనికురాలైన ఒక అందమైన కృశోదరి అతడంటే మోజుపడి అతణ్ణి విమోహితుణ్ణి చేసింది. ఈ ప్రేమ జంట హాడ్లీని ముగ్గురు భోజనం చేయాలని కోరింది. ముగ్గురు ఈత దుస్తులతో ఒకేసారి ఈత కొట్టాలని అంది. అయినా ఆ తల్లి ఇవన్నీ సహించింది. ఈ జంట అంతటితో ఊరుకోక ఆమెను వేరు పెట్టారు. ఫలితం విడాకులు. విడాకుల విషయంలో హాడ్లీ చాల ఉదారంగా వ్యవహరించింది. దీనిని హెమింగ్వే మెచ్చుకొన్నాడు. ఈసారి విడాకులు అంత తేలికగా ఉండదని పాలిన్ మనస్సులో అనుకొంది.

పాలిన్‌కు ఒక కొడుకు. 1931లో మరో కొడుకు. క్రమంగా ఈ వివాహ బంధం గూడ దిగజారజొచ్చింది. ఈలోపల హెమింగ్వే క్యూబాలోని పాన్ అమెరికన్ ఎయిర్‌వేస్ అధిపతి భార్య జేన్ మాసన్‌ను చేపట్టాడు. ఈమె హెమింగ్వే కంటె పద్నాలుగేళ్ళు చిన్నది. మంచి అందగత్తె. బాగా తాగుతుంది. స్పోర్ట్స్ కార్లు రెక్‌లెస్‌గా నడుపుతుంది. ఆమె తన ఈ సంక్షిప్త జీవితంలో వేగలేక అవసాదానికి (depression) గురైంది. ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించి ఆమె విఫలమైంది. కాని నడుము విరగగొట్టుకొంది. ఇక్కడ నుంచి హెమింగ్వేకు ఆమె అంటే ఆసక్తి సన్నగిల్లింది.

ఈలోపల పాలిన్ అతణ్ణి తిరిగి పొందాలనుకొంది. "మా నాన్న చాల డబ్బిచ్చాడు. నీకు కావలసినంత తీసుకో. ఏ సంగతీ తెలియజెయ్యి. మరో స్త్రీని నీ జీవితంలోకి

ఆహ్వానించవద్దు. నీ ప్రియమైన పాలిన్'' అని ఆమె అతడికి లేఖ రాసింది. అతని కోసం ప్రత్యేకంగా ఈత కొలను ఒకటి నిర్మించింది. ''ముక్కును, పెదాలను, ఉలిపిరి కాయలను, పుట్టు మచ్చలను ప్లాస్టిక్ సర్జరీతో అతడి కోసంగా సరిచేయించుకొని క్యూబా వస్తాను. నీ కోసం జుట్టుకు రంగు వేయించుకొంటాను'' అని రాసింది. కాని ఆమె క్యూబా యాత్ర సత్ఫలితాల నివ్వలేదు. To Have and Have not లో అతడామెకొక హెచ్చరిక చేశాడు. ఒక పురుషుణ్ణి నీవు బాగా చూస్తున్నట్లు, అతణ్ణి ఎక్కువగా ప్రేమిస్తున్నట్లు తెలియచేసిన కొలది, అతడికి నీవంటే త్వరలో విసగట గలుగుతుంది.

తరవాత అతడి జీవితంలో ప్రవేశించిన స్త్రీ మార్తా గెల్‌హోలెన్. ఈమె పత్రికా విలేకరి, రచయిత. నీలిరంగు కళ్ళు. మంచి పొడగరి. అతని కంటె పదేళ్ళు చిన్నది. శారీరకంగా అతడిని కలవడానికి ఇష్టపడేది కాదు. సంతానాన్ని కనడం ఆమెకు ఇష్టం లేదు. అందుకని ఒక బిడ్డను దత్తు చేసుకొంది. ''మార్కెట్‌లో కొనడానికి పిల్లలు దొరుకుతుంటే కనవలసిన పని ఏముంది?'' అందామె. అతడు పేరుమోసిన రచయిత అనే ఉద్దేశంతో అతడిని ఆమె పెళ్ళి చేసుకొందేగాని మరొకటి కాదు. అతడి సాహితీ ప్రభావం తనకు అంటుకొంటుందేమో నని ఆమె ఆశ. పాలిన్ చివరి వరకు అతణ్ణి తన వాడిగా ఉంచుకోవాలని ప్రయత్నించింది కాని కుదరలేదు. హ్యాడ్లీ తేలికగా విడాకులకు ఒప్పుకొన్న సంగతి గుర్తుకొచ్చింది. ఈమె విడాకులు అంత తేలికగా పడనీయలేదు.

అతడి తాగుడికి మార్తా అభ్యంతరం పెట్టింది. బార్ నుంచి ఇంటికి బయలుదేరమంది. అతను అత్యంత ప్రేమతో చూసుకొనే లింకన్ Lincoln కారులో బయలుదేరారు ఇద్దరూ. ఆమె కారు నడుపుతోంది. తాగనీయనందుకు కోపం వచ్చి, అతడామెను చేయి తిరగవేసి కొట్టాడు. దానితో ఆమెకు ఒళ్ళు మండిపోయి, కారు వేగం తగ్గించి, చెట్టుకు గుద్దించి, అతడిని కారులోనే వదిలి, తాను చక్కా ఇంటికి పోయింది. ఆ తరువాత దొంగచాటుగా ఆమెకు చెప్పకుండా లండన్ వెళ్ళిపోయాడు. ఆమె అతడిని వెతుకుతూ లండన్ పోయి 1944లో అతణ్ణి పట్టుకొంది.

ఆ తరవాత అతడి పతన వేగం పెరిగింది. ''అతడు నన్ను బెదరించాడు. నామీద అశ్లీలంగా పద్యం ఒకటి రాశాడు. దాని శీర్షిక 'మార్తా గెల్హారన్ యోనికి' (To Martha Gelluhorn's vagina) చిలికిపోయి ముడతలు పడిన పాత వేడినీళ్ల సంచి (Hot water bottle) మూతితో దానిని పోల్చాడు. ఏ స్త్రీతోనైనా పడుకోబోయేముందు ఈ పద్యం వినిపించేవాడు. రాను రాను అతడికి పిచ్చి ముదిరి పోయింది'' అందామె. అతని కొడుకు గ్రెగరీ గూడ ''తన తండ్రి మార్తాను తెగ ఏడిపించాడ''న్నాడు. 1944 చివరలో వారి మధ్య వివాహ బంధం విచ్ఛిత్తి అయింది. ''నా జీవితంలో నేను చేసిన పెద్ద పొరపాటు ఆమెను పెళ్ళాడడమే. ఆమె వట్టి తిరుగుబోతు'' అని బెరన్‌కు రాసిన ఉత్తరంలో పేర్కొన్నాడు.

నాలుగోది చివరదీ అయిన మేరీవెల్ష్ తోటి అతని వివాహం అతని జీవితాంతం సాగింది. దీనికి కారణం ఆమె గొప్పతనమే. ఆమెకు అతడి గురించిన ''భ్రమలు'' ఏమీ లేవు. అతడెటువంటి వాడో తెలుసు. 1945లో పారిస్ రిట్జ్‌లో మొదటిసారి కలుసుకొన్నప్పుడే అతడు పీకల దాకా తాగి ఉన్నాడు. అతడికి కావలసింది ''దాసీ-భార్య'' అని ఆమె అర్థం చేసుకొని విలేకరి ఉద్యోగం మానేసింది. తెలివైంది. శ్రమజీవి. అయినా అతడామెను తిట్టడం మానలేదు. అవన్నీ ఆమె సహించింది. ఆమెను వ్యంగ్యంగా, ''నేను ఎప్పుడూ టైమ్ పత్రిక

'కథ'ల కోసం జనరల్స్ దగ్గర పండుకోలేదు'', అంటూ ఉండేవాడు. అతడామెను "Papa's Pocket Venus" అని వర్ణించి, ''ఆమె క్షేత్రానికి క్రితం రాత్రి నాలుగు సార్లు నీరు పెట్టాను'' అని ఛార్లెస్ లాన్ హోమ్‌కు చెప్పాడు.

అందమైన, పేరున్న, డబ్బున్న ఆడవాళ్ల కోసం అతడేమైనా చేసేవాడు. ఈ నాలుగో భార్య మేరీ సమక్షంలోనే ఇతర ఆడవాళ్లను లాలించేవాడు. వెనిస్‌కు చెందిన ఆడ్రినా ఇవానిచ్ అంటే మరులుగొన్నాడు. Across the river and into the Trees (1956) యుద్ధానంతరం నవలకు ఈమెయే నాయిక. ఆ తరువాత 1959లో హెమింగ్వే సర్క్యూస్ మూటా ముల్లెతో వేసవి యడ్ల యుద్ధాలకు స్పెయిన వెళ్లినప్పుడు విలేకరి డాన్నిస్మిత్ అనే పందొమ్మిదేళ్ళ పిల్ల హెమింగ్వేని ఇంటర్వ్యూ చేయడానికి వచ్చింది. ఆమెకోసం అర్రులు సాచాడు. ఆమెను పెళ్ళాడే వాడేనని మేరీ మంచి భార్య అని జ్ఞాపకం వచ్చి, ఆమెను $ 250 లకు పనికి పెట్టుకొన్నాడు.

కార్లో వెళ్ళేటప్పుడు మేరీని వెనుక సీట్లో కూర్చోబెట్టి, ముందు సీట్లో ఈమెను చేతిక్రింద అట్టే పెట్టుకొనేవాడు. ఆ తరువాత ఈమె హెమింగ్వే కొడుకైన గ్రెగరీని పెళ్ళాడింది. హెమింగ్స్ త్రాగుబోతు. త్రాగుడు అతని జీవితానికి, రచనకు, కాల్ రిజ్‌కి మత్తుమందులా పనిజేసింది. త్రాగుడికి ఎంతగా అలవాటు పడ్డాడంటే 1920ల ప్రాంతాల ప్రాచుర్యంలోకి వచ్చిన "Have a drink" ఉక్తిని ఇతడే కనిపెట్టాడంటారు.

అతడి తండ్రి ఆత్మహత్య చేసుకొన్నాడు. ఇతడు అవసాదం (depression) పారనోయా లతో బాధ పడ్డాడు. ఆ సమయాల్లో ఏమి చేసేది అతడికే తెలిసేదే కాదు. అలాంటి ఒక తెరలో ఇంగ్లీషు డబుల్ బారల్ గన్‌తో తన జీవితాన్ని 2 జూలై 1961న అంతం చేసుకొన్నాడు. కాదు, గన్‌ను తుడుస్తుంటే పొరపాటున ట్రిగర్‌కు ఒత్తిడి తగిలి, పేలి మరణించాడంటారు కొందరు.

అతడు మృత్యువును ఎందుకు వాంఛించాడు? తన కోసం అతడు ఒక నీతిని, ఒక ప్రతిష్ఠను, ఒక వాస్తవాన్ని, విశ్వాసపాత్రతను నిర్వచించుకొన్నాడు. మరి వీటిని వేటిని అతడు ఆచరణలో పెట్టలేకపోయాడు. బహుశా ఇదే కాక, చివరి దశలో, తన సాహితీ వ్యాసంగంలో గూడ దిగజారుడుతనం ప్రవేశించిందని భావించాడు. 1954లో నోబెల్ బహుమతి ఆర్జించి పెట్టిన "The Old Man and the Sea" (1952)లో గూడ తనను తానే అనుకరించే హీన స్థితికి దిగజారాడు. తన పూర్వపు మేధను తిరిగి అందుకోలేక పోతున్నానని బాధపడి, అతడు మృత్యువుకు ఆహ్వానం పలికాడు.

అతడిలో దోషాలెన్నైనా ఉండవచ్చుగాని, అతడి సాహితీ విన్యాసంలో నిజాయితీ, సమగ్రతలు ఉన్నాయి. అవి అతడి జీవితాన్ని జ్వాజ్వల్యమానం చేశాయి. ఇంగ్లీషు రాయడంలో, కాల్పనిక రచనలో అతడు నూతన ఒరవళ్ళు దిద్దాడు. అతడి సృజనాత్మక కళాభినివేశం అతడిని మింగివేసింది.

# ఇక అమెరికాలో రావలసిన పెరిస్త్రోయికా

– సి. ధర్మారావు

ఇటీవలి చరిత్రను స్థూలంగా తీసుకుంటే పెట్టుబడిదారీ వ్యవస్థతో వ్యక్తికి పట్టం కట్టేను అనుకుంటూనే, వ్యక్తిని కేంద్ర స్థానంలో నిలబెట్టేను అనుకుంటూనే అతన్ని అధోగతికి లాగి దాదాపు ధ్వంసం చేసింది. సరే కమ్యూనిజం చూసేం కదా – వ్యవస్థలో మార్పే సర్వ రోగ నివారిణి అని 'శాస్త్రీయంగా' నమ్మించి ఇటు వ్యక్తినీ అటు దేశాన్నీ నట్టేట ముంచి తనూ మునిగింది.

బుద్ధివాదమూ, హృదయవాదమూ; వ్యక్తి-వ్యవస్థ; హక్కులు, బాధ్యతలూ, ఈ వైరుధ్యాలన్నీ అపరిణత దశలో మనుష్యులు కృతకంగా నిలబెట్టిన గోడలు. ఇవి నిజానికి వైరుధ్యాలూ కావు, విడివిడి అంశాలు కావు. విడదీయరానంతగా ఒక దాంట్లో మరొకటి కలిసిపోయిన ద్వంద్వాలు. అయినా ఒక శత్రువుని సృష్టించుకొని పోరాడడం మనిషికి మొదటినుంచి మక్కువైన బలహీనత. ఆ పోరాటంలోతన హీరోయిజం, గ్లోరీ యివేవో ప్రదర్శించ వచ్చని ఉబలాటం. వర్గ పోరాటం, వర్గ శత్రువులు అన్న భావం, అందుకే మన కమ్యూనిస్టులకు అంత ఇష్టం. ఏదీ దొరక్కపోతే వారు జార్జిబుష్ విగ్రహాన్ని ప్రతిష్ఠించి చేతులు విరిగే దాకా గుద్దుతూ కూర్చుంటారు. నిజానికి దీనికి, ఆ విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టడానికి తేడా ఏమీ లేదు.

ప్రతి మనిషి తను నలుగురిలో గుర్తింపబడాలని, నలుగురూ తనని మెచ్చుకోవాలని ఆరాటపడతాడు. ఈ ఆరాటం స్వతస్సిద్ధం. దీనినే పాశ్చాత్యులు 'పేషన్ ఫర్ డిస్టిన్‌క్షన్' అన్నారు. స్థూలంగా మనం దీన్ని కీర్తి కాంక్ష అనవచ్చు. దీనిలో భాగమే కృత్రిమంగా శత్రువును సృష్టించుకోవడం, దానితో పోరాడడం. కొత్తగా ఏవైనా విజయాలు సాధించడం కంటే ఇది తేలిక. అందుకే మనిషి ఈ ద్వంద్వాలలోనే సతమతమౌతాడు.

ఇంతకీ వ్యక్తి వికాసం, సమాజ అభ్యుదయం అన్నవి కూడా రెండూ వేరు విషయాలు కావు. రెంటికీ ప్రగాఢమైన బంధం వుంది. ఇవి పరస్పర ఆశ్రయాలు అన్నా చాలదు. వ్యక్తి వికాసం లేదా పరిపక్వత (ఫుల్ ఫిల్ మెంట్) అన్నది సమాజాభ్యుదయంలోనే ఉంది. కనుక అవి రెండూ ఒకటే. విడిగా వ్యక్తి వికాసం, పరిపక్వత చెందదు. (అట్లా చెందగలిగే వాడు ఎక్కడైనా హిమాలయాల్లో వుండి అక్కడే నిష్క్రమిస్తాడేమో) సమాజాభ్యుదయమే తనకి వ్యక్తిగా పరిపక్వత, వికాసమూనూ. అతడు కీర్తి సంపాదించినా, విజ్ఞాన శిఖరాలు అధిరోహించినా, కళాసృష్టి చేసినా ఆ మేరకు సమాజం కూడా సంపాదించాలి, అధిరోహించాలి, సృష్టిచేయాలి. లేకపోతే అతడు ఎక్కడివాడు అక్కడే ఉన్నట్లు.

ఎందుకంటే – వ్యక్తి అన్నవాడు ఏ అతిలోకం నుంచో హఠాత్తుగ ప్రత్యక్షమైన దృశ్యంకాదు. తన పరిసరాల్లోని జీవి. లేదా పరిసరాల్ని తనలో యిముడ్చుకున్న జీవి. ఈ పరిసరాల్నే మనం సమాజం అంటున్నాం. ఈ జీవి వికసిస్తుంటే పరిసరాలు వికసిస్తుంటాయి.

ఈ వ్యక్తి వికాసం – సాధ్యమైనంత ఎక్కువగా సంతనపడే పద్ధతి ఏదైనా ఉందా? ఆ పద్ధతినే వ్యవస్థ అనవచ్చు. ఈ పద్ధతి గురించి ఆలోచించి ఏర్పాటు చేసుకోవలసింది కూడా వ్యక్తే. అందుచేత – ఎటు తిరిగి చూసినా వ్యక్తే స్టార్టింగు పాయింట్ అవుతాడు. రక్త మాంసాలతో తిరుగాడే అతని దగ్గరే కథ మొదలు కావాలి. అతని స్వేచ్ఛ అంత అమూల్యమైనది కూడా అవుతున్నది. అతనే అన్ని యిజాలికి వెన్నెముక కావాలి.

మదనపల్లిలోనో, మహబూబ్‌నగర్‌లోనో 1991 సంవత్సరంలో వున్న వ్యక్తికి – అతను తనలో యిముడ్చుకున్నంత, యిముడ్చుకోగలిగినంత పరిసరాల్లో - అతను మసలవలసిరావడం

అర్థవంతమైన పద్ధతి. ఈ పరిసరాలనే సామీప్యం' (విసినిటి) అనీ ఈ పద్ధతినే సర్వోదయం అనీ గాంధీగారు అన్నారు. ఈ సామీప్యం దేశమంత, రాష్ట్రమంత కూడా వుండదు. మహా అయితే జిల్లా అంత. ఎందుకైనా మంచిదని ఆయన ''మరీ దగ్గరి సామీప్యము'' అన్న భావన కూడా ప్రవేశపెట్టారు. అది ఇప్పటి మండలం అంత ఉంటుంది. ఒక వ్యక్తి వికాసం మరీ దగ్గర. సామీప్యాన్ని, రాష్ట్రాన్నీ, దేశాన్ని, మానవ జాతిని కూడా తనతో యిముడ్చుకోవడం అసంభవం కాదు. కానీ గాంధీగారికి అంత దురాశ లేదు. ఇంట గెలిచి రచ్చ గెలవడం ముఖ్యం. ఒకడుగు ముందుకు పడితే నాకు చాలు అని అన్నాడాయన. ఆయన గారి సర్వోదయ – మరేమీ కాదు – వికేంద్రీకరణ. రాజకీయ, ఆర్థిక, సామాజిక వికేంద్రీకరణ. ఈనాడు సైన్సు టెక్నాలజీలు వచ్చి ఈ సామీప్యాన్ని పూర్తిగా మార్చివేశాయి. ఇంతకంటే ఈ వ్యక్తి తన వికాసానికి, పరిపక్వతకూ కావలసినంతగా, కావలసినట్టుగా – అంటే తన పరిసరాల వికాసానికీ కావలసినంతగా కావలసినట్టుగా - సాంకేతిక జ్ఞానాన్ని తానే పెంపొందించుకోవాలి. అట్లా కాకుండా ఎక్కడో పైనుంచి దాడిచేసి వస్తున్న సాంకేతిక జ్ఞానం అతని వికాసానికి కానీ, అతని పరిసరాల వికాసానికి కానీ ఏ మాత్రం తోడ్పడదు.

ప్రపంచాన్ని ఈ టెక్నాలజీ దాడికి గురిచేస్తున్నవి పశ్చిమ దేశాలు. ముఖ్యంగా అమెరికా దేశం. అక్కడి వ్యవస్థలో వ్యక్తికి పట్టం కట్టిన మాట నిజమే. కానీ వ్యక్తి వికాసానికి మూలధాతువు వ్యక్తి స్వేచ్ఛ అనుకున్నాము. అయితే ఈ స్వేచ్ఛ, బాధ్యతలులేని విశృంఖలమైన స్వేచ్ఛ కాదు. ఒక వ్యక్తి స్వేచ్ఛ అనగానే అతని తోటి వారి స్వేచ్ఛ కూడా వచ్చి ముందు నిలబడుతుంది. వెంటనే వ్యక్తి స్వేచ్ఛకు పరిమితులు ఏర్పడతాయి. అంటే ఈ స్వేచ్ఛ, దాని పరిమితులు ఒకే నాణెం యొక్క బొమ్మ బొరుసులు. వీటినే హక్కులు, బాధ్యతలు అని కూడా అనవచ్చు. నిజానికి వ్యక్తికి స్వతస్సిద్ధంగా ఉండేవి బాధ్యతలే, వాటిలోనుంచే అతనికి హక్కులు సంక్రమిస్తా యని కూడా గాంధీగారు నమ్మారు. ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించినందువల్ల ఈనాడు అమెరికా సంస్కృతి వెర్రితలలు వేసింది. 1776 సంవత్సరం నాటి అమెరికా విప్లవంలో కానీ, 1789వ సం.లోని ఫ్రెంచి విప్లవంలో కానీ జ్వాజ్వల్యమానంగా వెలిగిన స్వేచ్ఛ, సమానత్వం - అన్న ఆదర్శాలలో సమానత్వమన్నది ఈనాడు అమెరికాలో కంటికి కనిపించకుండా అదృశ్యమైంది. అమెరికా అంటే ఈనాడు మనకు 'లిబర్టీ' విగ్రహం గుర్తుకు వస్తుందేమో కానీ, సమానత్వమన్నది ఏ కోశాన స్మరణకు రాదు. ఆ జాతి చేతనలో సమానత్వం అన్న భావం పూర్తిగా లుప్తం కావడానికి అనేక కారణాలు ఉన్నాయి. అది వేరే కథ. సమానత్వపు ఆదర్శాలను తిరిగి ప్రజ్వలింపచేసిన నాడే ఆ దేశం మనుగడ సాగిస్తుంది. తన ప్రపంచ నాయకత్వం నిలుపుకొంటుంది. అది కానినాడు అమెరికాతోబాటు మిగతా దేశాలు కూడా అధోగతి వైపు పయనించడం తథ్యం.

అందుచేత ఈనాడు పెరిస్ట్రోయికా అర్జంటుగా రావలసిన మరొక దేశం ఏదయినా ఉందీ అంటే అది తప్పకుండా అమెరికా దేశమే.


అమెరికా 1776లో ''మరో ప్రపంచం'' అన్న ఉజ్వల స్వప్నం కన్నది. ఇటీవలి గల్ఫ్ యుద్ధంలో అనూహ్యమైన విజయం తర్వాత మళ్లీ ఆ దేశంలో ''నూతన ప్రపంచ వ్యవస్థ'' ''దాని నాయకత్వం'' అన్న మాటలు వినిపిస్తున్నాయి. అమెరికా ఆత్మహత్యా సదృశమైన పోకడలు గమనిస్తున్న అక్కడి విమర్శకుడొకరు – నూతన ప్రపంచమూ లేదు, వ్యవస్థ మొదలే లేదు అని గేలి కూడా చేసాడు. ఏమైనా, ఆదేశం మానవ జాతి గతినే శాసించగల ఒక గొప్ప కూడలికి వచ్చి నిలబడి వుంది. దాని ప్రస్థానం ఎటో?



రష్యన్ ప్రెసిడెంట్ బోరిస్ ఎల్సిన్

MISIMI/ మిసిమి RNI Regd No.45042/90 Telugu Monthly Hyderabad-500 020

Postal Regd. No.H/SD/191



గల్ఫ్ లో మండుతున్న చమురు బావులు